




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం 10-5-2025 పేజీలు: 8

# ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం




## కార్మికులను తగ్గించు..

# ఉత్పత్తిని పెంచు..

## స్టీల్‌ప్లాంట్ నినాదం

- 7. 3 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా అడుగులు
- తొమ్మిది వేలకు పరిమితం కానున్న కార్మికులు, ఉద్యోగులు

(విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్)

విశాఖ ఉక్కు కర్మాగారంలో చిత్రమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు అధిక సంఖ్యలో కార్మికులు ఉన్నప్పటికీ ఉక్కు ఉత్పత్తి 5.5 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తికి చేరుకోవడం గగనమయ్యేది. మూడు బ్లాస్ట్ ఫర్నెస్‌లు పనిచేసినప్పుడు కూడా రాని ఉత్పత్తి, పెద్ద సంఖ్యలో కార్మికులను తొలగించిన తర్వాత గతానికి మించిన ఉత్పత్తిని తీసుకువస్తోంది విశాఖ స్టీల్ ప్లాంట్. ఉక్కు కర్మాగారంలో కార్మికుల సంఖ్యను గణనీయంగా తగ్గించుకోవాలన్న యాజమాన్య నిర్ణయం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. స్టీల్‌ప్లాంట్‌లో గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే అనేక ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి.

విశాఖ స్టీల్‌ప్లాంట్లో తొలి విడత 1,504 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారు. రెండో విడత 170 మంది కార్మికులకు ఉద్వాసన పలికారు. ఇంకా మరో 3,500 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించేందుకు స్టీల్ యాజమాన్యం రంగం సిద్ధం చేస్తోంది. అంతేకాదు గతంలో వీఆర్ఎస్ కావాలని దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందిని రిజెక్ట్ చేసింది. ఇలా రిజెక్ట్ అయిన వారికి కూడా త్వరలోనే వీఆర్ఎస్ ఇచ్చి పంపించాలని యాజమాన్యం నిర్ణయించుకున్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం. 9వేల మంది కార్మికులతో ప్లాంట్ కార్యకర్తలను కొనసాగించాలని యాజమాన్యం భావిస్తోంది. అంతేకాకుండా సుమారు 98 మందికి ప్రీ మెచ్యూర్ రిటైర్‌మెంట్ ఇవ్వాలన్న ఆలోచనలో కూడా యాజమాన్యం ఉన్నట్టు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. ఇంత మందిని తొలగిస్తే అనుకున్న స్థాయిలో ఉక్కు ఉత్పత్తి జరుగుతుందా? (తరువాయి 2వ పేజీలో)

# వాటర్ స్పోర్ట్స్‌కు పూర్వ వైభవం

**శాప్ ఛైర్మన్ రవినాయుడు**



**విశాఖపట్నం, మే 9, మేజర్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విశాఖ రుషికొండ ప్రాంతంలో నిర్వీర్యమైన వాటర్ స్పోర్ట్స్ కు పూర్వవైభవం చేకూరుస్తున్నామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. రుషికొండలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కెనాయింగ్ అండ్ కయాకింగ్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం ఆయన ప్రారంభించారు. తొలుత వాటర్ స్పోర్ట్స్ నిర్వహిస్తున్న డీఎస్ఏ ల్యాండ్ పరిశీలన అనంతరం కయాకింగ్ క్రీడాకారులతో కలిసి బోట్ రేసింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ విశాఖ వేదికగా వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధి చేయాలని 2002లోనే అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు భావించారని (తరువాయి 2వ పేజీలో)

# మెగా జాబ్ మేళా విజయవంతం



**విశాఖపట్నం, మే 9, మేజర్ న్యూస్:** పెందుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. పెందుర్తి పీఎంశ్రీ హై స్కూల్ లో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, హోం మంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి పాల్గొని మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 5000 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. సుమారు 50 కంపెనీలు ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు అర్హతలు సాధించిన నిరుద్యోగులకు అతిథుల చేతి మీదగా నియామక పత్రాలు అందజేశారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అతిథులు చేతి మీదగా సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు యువతకు ఉద్యోగ అవకాశాలు (తరువాయి 2వ పేజీలో)

# అర్ధరాత్రి కబ్జా గ్యాంగ్ అరాచకం..





- ఆనవాళ్ళు లేకుండా కూల్చివేత
- ప్రశాంత నగరంలో అలజడి
- విధ్వంసంపై సీపీకి బాధితుల ఫిర్యాదు

**విశాఖపట్నం, మే 9, మేజర్ న్యూస్:** ప్రశాంత నగరంలో అలజడి చెలరేగింది. అర్ధరాత్రి దాటాక ఖాళీ భూములను టార్గెట్ చేస్తూ కొంతమంది దుండగులు విధ్వంసకాండ సృష్టించడం...ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్ మారింది. ఎప్పుడూ జరగనంతగా దుండగులు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలతో వచ్చి, వాచ్మెన్ లను ఎత్తుకెళ్లి ఆ స్థలాల్లో ఉన్న భవనాలను కూల్చివేసి నగర వాసులను భయభ్రాంతులకు గురిచేసింది. విశాఖ మహా నగరంలో గురువారం అర్ధరాత్రి దాటాక దుండగులు హల్చల్ చేశారు. దాదాపు 20 నుంది. గ్యాంగ్ బీచ్ రోడ్డు ప్రాంతంలో హడావుడి సృష్టించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాల్లో వచ్చి భవనాల్ని ధ్వంసం చేయడం తో పాటు, కాపలాగా వున్న ఇద్దరు వాచ్ మెన్లను వాహనాల్లో తీసుకుపోయి, విధ్వంసకాండ పూర్తయ్యాక రుషికొండలో వారిని వదిలిపెట్టారు. ఈ సంఘటనపై విశాఖ పోలీస్ కమిషనర్ ఫిర్యాదు చేసారు. రామానాయుడు స్టూడియో సమీపంలోని సినీ నటుడు పిట్టా రాజేష్ అనే వ్యక్తి సర్వే నెంబర్ 345/7లో 2008లో 2964 గజాల స్థలాన్ని కొనుగోలు చేసిగదిని నిర్మించుకున్నారు. ఆ స్థలానికి సమీపంలోనే మరో వ్యక్తి కూడా భూమి కొనుగోలు చేసి గెస్ట్ హౌస్ నిర్మించారు. రెండు భవనాల వద్ద ఇద్దరు ఇద్దరు వాచ్మెన్లు కాపలాగా ఉన్నారు. . శుక్రవారం తెల్లవారుజామున రెండు లారీలు, ఒక పొక్లెనర్, ఐదు కార్లలో వచ్చి వాచ్మన్లను తమ వాహనాల్లో తీసుకుపోయారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి. సిసి కెమెరాల్ని ధ్వంసం చేసి, నిర్మించిన భవనంతో పాటు ఇక్కడి గదిని కూడా పడగొట్టారు. అయితే వారొచ్చిన వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేవని, వాటి స్థానంలో తెల్ల కాగితాలు అంటించి ఉన్నాయని వాచ్మెన్ శివ, వెండయ్య చెబుతున్నారు. తమ వద్ద ఉన్న ఫోన్లు తీసుకొని వాచ్మెన్తో దుండగులు వచ్చిన కార్లలో ఎక్కించుకుని తెల్లలేదాకా తిప్పారని, భవనాల్ని కుచ్చేస్తున్న చోట ఉన్న వ్యక్తులతో అంతా ఒకేనా' అన్న తర్వాతే తమను రుషికొండ ప్రాంతంలో విడిచి పెట్టారని పిట్టా రాజేష్ బంధువు సతీష్ విషయం తెలియజేశామని. ఇంత ఘోరం తామెప్పుడూ చూడలేదని, వచ్చిన వారి మాటల్ని వింటుంటే కడప జిల్లా స్లాంగ్ వినిపిస్తుందని అదే జిల్లాకు సంబంధించిన గ్యాంగ్ అనుకుంటున్నామని తెలిపారు. దీంతో తాము తొలుత 100 టోల్ ఫ్రీ నంబర్కు ఫిర్యాదిచ్చాక, సీపీ శంఖబ్రత బాక్చిని ఆశ్రయించామని తెలిపారు. ఈ విషయమై పీఎంపాలెం పోలీసుల్ని సంప్రదించగా, సంఘటన నిజమేనని, అయితే స్థల యజమానులు వారి వద్దమన్న పత్రాల్ని తీసుకురామన్నామని పిఎంపాలెం పోలీసులు తెలిపారు.

# సర్వీస్ రోడ్డులో వాహనాలను నిలపరాదు: మేయర్



**విశాఖపట్నం, మార్చి 25, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్ 2లో పదో వార్డు ప్రాంతాల ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పదోవార్డులో ఇందిరా గాంధీ నగర్, రాజీవ్ నగర్ , బి .ఎన్.ఆర్ నగర్ ప్రాంతాలను జీవీఎంసీ అధికారులు, పదో వార్డు టిడిపి నాయకులు మద్దెల రాజశేఖర్ తో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో ముందుగా ఆదర్శ్ నగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్ ప్రదేశం ఎక్కువగా ఉన్నందున వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగి ప్రమాదాలకు గురవుతున్నందున పోలీస్ డిపార్ట్మెంట్ సమన్వయంతో ట్రాఫిక్ ఐరన్ తగ్గించి మార్గం సులభతరం చేయాలని మేయర్ జోనల్ కమిషనర్ కె .కనకమాలక్ష్మి ను ఆదేశించారు. ఆ సమీపాన పెట్రోల్ బంకు సర్వీస్ రోడ్డు పరిసరాల్లో , ఇందిరాగాంధీ నగర్ ప్రవేశ ద్వారం వద్ద మరమ్మతులు చేపట్టి కాలువలను నిర్మించాలన్నారు. అదే పరిసరాల్లో సర్వీస్ రోడ్లో ఎప్పటినుండో పాత వాహనాలను నిలుపుకున్న వాటిని వెంటనే తొలగించాలని మేయర్ ఆదేశించారు. ఇంద్ర గాంధీ నగర్ లో విద్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నందున వాటిని పరిశీలించి మార్పు చేసేందుకు చర్యలు చేపట్టాలని, పలు చోట్ల నివాసిత ప్రాంతాల నుండి వచ్చిన కాలువ నీరు కు అడ్డంకులు ఉన్నందున వాటిని సరి చేయాలని, రాజీవ్ నగర్ లో రోడ్లు మరమ్మతు గురైనందున సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదన చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు, ఆ ప్రాంతంలో పారిశుధ్య కార్మికుల విధులను సరిచేసి నిత్యం పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మేయర్ ఆదేశించారు. అనంతరం బిఎన్ఆర్ నగర్ లో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ చేసే వాహనాన్ని తనిఖీ చేసి అందులో తూకాలను స్వయంగా మేయరు పరిశీలించారు. బిఎన్ఆర్ నగర్ కొండవాలు ప్రాంతం సమీపాన ఉన్నందున తాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు మేయర్ కు విజ్ఞప్తి చేశారు. ఆ ప్రాంతంలో వ్యక్తిగత కొళాయిల పైప్లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నందున మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేసి నీటికి ఇబ్బంది లేకుండా ప్రతిపాదన చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు కె .వి. ఎన్ .రవికి మేయర్ ఆదేశించారు. ఆ ప్రదేశంలో తుప్పలు పెరిగి ఉన్నందున దోమల వృద్ధి చెందకుండా వాటిని తొలగించాలని, అచ్చటనే ప్రధాన గెడ్డలో పెరిగిపోయి ఉన్న వ్యర్థాలను గమనించి , అస్తవ్యస్తంగా ఆగిపోయి ఉన్న నిర్మాణ పనులు పై ఆరా తీసి, వెంటనే కాంటాక్టర్ ను పిలిపించి , సంబంధించిన పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసెలా చర్యలు చేపట్టాలని కార్యనిర్వాహక ఇంజనీర్ శాంతిరాజుకు మేయర్ ఆదేశించారు. వార్డులో అన్ని ప్రాంతాల్లో ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి వార్డును అభివృద్ధిపరిచేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు మేయర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ ,పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు ,సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిషోర్ , ఇ ఇ సుధాకర్, డిసిపి హరిదాసు, ఏసీపి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 8 వినతులు



**విశాఖపట్నం, మార్చి 25, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 8 వినతులు వచ్చాయని జీవీఎంసీ సిటీ ప్లానరు వి.మీనాకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 08 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 02, 3వ జోన్ కు 01, 4వ జోన్ కు 01, 5వ జోన్ కు 02, 7వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదు చేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# మెగా జాబ్ మేళా విజయవంతం

కల్పించినందుకు చాలా ఆనందంగా ఉందని ఈ మెగా జాబ్ మేళా నిర్వహించినందుకు పంచకర్ల రమేష్ బాబును అభినందించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహాయ సహకారాలతో పెందుర్తి నియోజకవర్గం లో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని దానికి ముఖ్యఅతిథిగా రావడం చాలా ఆనందంగా ఉందని గత ఐదు సంవత్సరాలుగా నిరుద్యోగులు ఉద్యోగాలు లేక నిరీక్షిస్తున్న సమయంలో చాలా కంపెనీలు ఉద్యోగాలు ఇస్తామని ముందుకు రావడం శుభ పరిణామంగా భావించాలన్నారు. విద్యా ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఐదు సంవత్సరాలు లోపు దానికి అనుగుణంగా టిసిఎస్ కి, గూగుల్ కి ల్యాండ్ ఇవ్వడం జరిగిందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పించిందని ఆమె అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ స్కిల్ మెగా జాబ్ మేళా ను స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చక్కగా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నందుకు అభినందనీయమని తెలిపారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యువతకు నిరుద్యోగ అవకాశాలు కల్పించాలని ధ్యేయం గా ప్రభుత్వం పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యువతకు పలు పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే వారి భవిష్యత్తుకు పునాది వేసుకునే అవకాశం ఉంటుందని మా జనసేన ఎమ్మెల్యేలకు ఎప్పుడు సూచిస్తుంటారని. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవి దృష్టిలో ఉంచుకొని జాబ్ మేళాకు వచ్చే యువతీ యువకులకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు సత్కరించుకోవడం జరిగిందని తెలియజేశారు, ఈ మెగా జాబ్ మేళా మన పెందుర్తి మండలంలో ఏర్పాటు చేసుకోరు జరిగిందని 50 కంపెనీ ప్రతినిధులు పాల్గొని సుమారు 5000 మంది పాల్గొని నిరుద్యోగులను ఎంట్రీలు చేసి అర హతలు సాధించిన 3000 పైగా నిరుద్యోగులకు కంపెనీల నియామక పత్రాలు గౌరవ శాసనసభ్యులు చేతుల మీదగా అందించడం జరిగిందని నిరుద్యోగాలకు ఉద్యోగ కల్పించిన కంపెనీలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పెందుర్తి మండల రెవెన్యూ ఆఫీసర్ ఆనంద్ , జీవీఎంసీ జోన్ 6 జోనల్ కమిషనర్ జోన్ 8 జోనల్ కమిషనర్ హైమావతి , విశాఖపట్నం జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ చాముండేశ్వరరావు , అనకాపల్లి జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోవింద్ , జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సుబ్బి రెడ్డి , పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ కంపెనీలకు సంబంధించిన విద్యార్థి డిపార్ట్మెంట్ అధికారులు ఈ యొక్క మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాటర్ స్పోర్ట్స్‌కు పూర్వవైభవం

తక్షణమే ఆచరణలో పెట్టడంతోపాటు 2019 వరకూ సమర్థవంతంగా వాటర్ స్పోర్ట్స్ నిర్వహించామన్నారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కారణంగా వాటర్ స్పోర్ట్స్ నిర్వీర్యమైందన్నారు. డీఎస్ఏ పరిధిలోని వాటర్ స్పోర్ట్స్ నిర్వహణకు కేటాయించిన స్థలాన్ని సైతం సైకో జగన్ కబ్జా చేసి ఆక్రమణలకు పాల్పడటం దారుణమన్నారు. కూటమి రాకతో వాటర్ స్పోర్ట్స్ కు పూర్వవైభవం చేకూరుస్తున్నామని, శాప్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టాక వాటర్ స్పోర్ట్స్ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే రుషికొండలోని డీఎస్ఏ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో విశాఖలో వాటర్ స్పోర్ట్స్ ను అభివృద్ధి చేస్తున్నామని, అతి త్వరలోనే అత్యుత్తమ క్రీడావసతులు కల్పిస్తున్నామన్నారు. డీఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును సద్వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా వాటర్ స్పోర్ట్స్ లో విశాఖ నుంచి అంతర్జాతీయ క్రీడాకారులు రాణించాలని సూచించారు. వాటర్ స్పోర్ట్స్ కేవలం క్రీడ మాత్రమే కాదని, ఆపత్కాలంలో ప్రాణాలను కాపాడే బాధ్యతాయుతమైన గొప్ప వరమన్నారు. అలాగే కెనాయింగ్ అండ్ కయాకింగ్ లో ఉన్న 11 క్రీడలను విశాఖలో నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వాటర్ స్పోర్ట్స్ లో రాణించే క్రీడాకారులకు భద్రతా దళాల్లోనూ మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. రానున్న రోజుల్లో వాటర్ స్పోర్ట్స్ పేరు చెబితే విశాఖపట్టణమే గుర్తొచ్చేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ జూన్, కెనాయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ బలరామ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తిని పెంచు

అన్న అనుమానం చాలామందికి రావచ్చు కానీ స్టీల్ యాజమాన్యం తక్కువ కార్మిక శక్తితో గతంలో కన్నా అధికంగా ఉత్పత్తిని సాధించడానికి రంగం సిద్ధం చేస్తోంది. ఇది ఇలా ఉండగా ఒకపక్క కార్మికులను తొలగిస్తూ, మరోపక్క ఉత్పత్తిని పెంచుకుంటూ ఈ ఆర్థిక సంవత్సరంలో సుమారు 19 కోట్ల రూపాయల లాభాలను విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్జించింది. అంతేకాకుండా త్వరలోనే మూడో బ్లాస్ట్ ఫర్నెస్ ను కూడా అందుబాటులోకి తేవాలని ప్రయత్నిస్తుంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం 1400 కోట్ల రూపాయలను కూడా మంజూరు చేసిందని సమాచారం. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సాయంతో ఉత్పత్తి లక్ష్యాన్ని 7. 3 మిలియన్ టన్నులకు తీసుకువెళ్లాలని ఆలోచనలో స్టీల్ యాజమాన్యం అడుగులు ముందుకు వేస్తుంది. అయితే ఎందుకు సరిపడా కోక్ లభ్యత లేకపోవడంతో మూడవ బ్లాస్ట్ ఫర్నెస్ అందుబాటులోకి రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది.

### కొరవడిన మెయింటినెన్స్

ఇదిలా ఉండగా స్టీల్ ప్లాంట్ లోని వివిధ విభాగాల్లో మెయింటెనెన్స్ సరిగా లేకపోవడం వలన యంత్రాలపై ఒత్తిడి పెరిగి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో కార్మికులు పనిచేస్తున్నారు. ముఖ్యంగా కోకోవెన్, ఎస్ఎంఎస్, సింటర్ ప్లాంట్లలో మెయింటెనెన్స్ చేయాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ విశాఖ స్టీల్ యాజమాన్యం ఉత్పత్తిని పెంచి కార్మికులను తగ్గించుకోవాలన్న లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళుతుందని చెప్పక తప్పదు.

# నేడు తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం: మధు



**గరుగుబిల్లి మే 9, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యము మరియు కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆదేశాల మేరకు మండల తెలుగు దేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించనున్నామని మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు అక్కేన మధుసూదనరావు వెల్లడించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలుగు దేశం పార్టీ నాయకులు ,కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంను ఎర్రన్న గుడి జంక్షన్ లోని నాయుడు బిల్డింగ్ మెటీరియల్స్ షాపు ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.విస్తృతస్థాయి సమావేశం కు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య దర్శి ఆరేటి మహేష్ హాజరవుతున్నా రని పేర్కొన్నారు.ఈమేరకు విస్తృత స్థాయి సమావేశంకు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నాయకులతో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కార్యకర్తలు, హాజరు కావాలని మండల టిడిపి అధ్యక్షులు మధుసూదనరావు కోరారు.

# పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలి



**విశాఖపట్నం, మే 9, మేజర్ న్యూస్:** యునైటెడ్ పోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్, వి డి ఎల్ బి యూనియన్( సిఐటియు ) మరియు పెన్షనర్స్ పోర్ట్ గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రి వద్ద 221వ రోజున నిరసన కార్యక్రమం జరిగింది యూనియన్ అధ్యక్షులు జె.సత్యనారయణ మాట్లాడుతూ ఎప్రిల్ 8 ఓపెన్ చేయాలన్న టెండర్ మళ్లీ 12వ తేదీకి వాయిదా వేశారు ఇలా వాయిదాలు వేయడం కాదు పూర్తిగా హాస్పిటల్ ప్రైవేటు ఇవ్వాలని టెండర్స్ రద్దు చేయాలి. ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా ఉద్యోగుల హక్కులను, వారి కుటుంబాల ఆరోగ్య భద్రతను క్షీణింపజేసే దిశగా ఉందని విమర్శించారు. ఈ సంవత్సరం 724.4 కోట్ల రూపాయల లాభాలను సొంతం చేసుకున్న విశాఖపట్నం పోర్ట్ నుంచి 171 కోట్ల రూపాయల పన్నులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్నారు. అయినా పోర్ట్ హాస్పిటల్‌ను ప్రైవేటు వర్గాలకు అప్పగించడం సిగ్గుచేటు. ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ హాస్పిటల్‌ను కేవలం లాభాల కోసం ప్రైవేటు వారికి ఇచ్చేయడం అన్యాయం. కార్మిక వర్గాల హక్కులను హరిస్తుంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమం, ఆరోగ్యాన్ని హరించడమే కాకుండా, ప్రజలకు మెరుగైన సేవలను అందించాల్సిన బాధ్యతను విస్మరించిందన్నారు.




## దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుడు మురళి నాయక్ మృతి విషాదకరం

**– స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం టౌన్, మే 9, మేజర్‌న్యూస్:** దేశ రక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ మృతి పట్ల స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ శాసనసభ నియోజకవర్గంలోని గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్, జమ్మూకాశ్మీర్‌లో పాకిస్థాన్ సైన్యం జరిపిన బాంబు దాడిలో వీరమరణం పొందారు. ఈ నేపథ్యంలో స్పందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ మృతి అత్యంత బాధాకరమని, ఆయన త్యాగం చిరస్థాయిగా గుర్తింపు పొందుతుందన్నారు. అమర వీరుడిగా నిలిచిన మురళి నాయక్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి సైనికుడి త్యాగం, దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలుస్తుందని ఆయన అన్నారు.

## నాగయ్యపేటలో పరిసరాలను శుభ్రపరిచిన అధికారులు



**దేవరాపల్లి, మే 9, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగయ్యపేట గ్రామ పంచాయతీలో మండల ప్రత్యేక అధికారి మంజుల వాణి, ఎంపీడీవో ఎం వి సువర్ణ రాజు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చెత్త చెదరంతో పేరుకుపోయిన పరిసరాలను శుభ్రపరిచారు. మండల్ స్థాయి అధికారులు, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, గ్రామ సర్పంచ్ కర్రి పుష్ప నాయుడు పాల్గొన్నారు. సంపద కేంద్రం చుట్టూ జంగిల్స్ చెత్తాచెదారంను క్లీన్ చేశారు. వెటర్నరీ హాస్పిటల్, స్కూల్ ఎదురుగా ఉన్న చెత్తను శుభ్రపరిచారు. సచివాలయం వెనుక భాగంలో చెత్త ఉండటం గమనించిన ప్రత్యేక అధికారిణి దానిని కూడా తొలగించారు. అనంతరం గ్రామంలో మురుగు కాలవలను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. అదే సమయంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ భాగ్య, హౌసింగ్ ఏఈ తేజ, ఏపిఎం ప్రభాకర్, ఇన్చార్జి ఈవో పి ఆర్ డి అనంత ఉమాదేవి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, పంచాయతీ కార్యదర్శి జీవన్ బాబు, ఎమ్మార్సీ పైడిరాజు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి మరణం పై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రగాఢ సానుభూతి




**అచ్చుతాపురం, మే 9, మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్ మాకు బాంబుదాడులో అమరుడైన సత్యసాయి జిల్లా జవాన్ మురళి నాయక్ వీరత్వంపై ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్పందించారు. దేశ భద్రత కోసం ప్రాణాలర్పించిన మురళి త్యాగాన్ని మరవలేమని అన్నారు. మురళి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారు ఒంటరి కాదని వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఇప్పుడు తోడు నీడ ట్క గా ఉంటుందని విజయకుమార్ తెలిపారు.ంం

## అర్ధరాత్రి డి.ఎస్.పి వాహనాలు తనిఖీ



**కశింకోట, మే 9,మేజర్‌న్యూస్:** ఇటీవల జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని ఫహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడి నేపథ్యంలో, అనకాపల్లి జిల్లా ఎస్ పి తుహిన్ సిన్హా గారి ఆదేశానుసారం, అర్ధరాత్రి మధ్య సమయంలో కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు డిఎస్పీ ఎం. శ్రావణి పర్యవేక్షణలో, కశింకోట సిఐ అల్లు స్వామినాయుడు, ఎస్ఐ మనోజ్ కుమార్ ,పోలీస్ స్టేషన్ సిబ్బంది సమిష్టిగా నిర్వహించారు. బయ్యవరం జంక్షన్, తాళ్లపాలెం జంక్షన్ ప్రాంతాల్లో అనుమానిత వాహనాలపై క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ంంఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని చెప్పారు. ప్రజల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ చర్యలు ప్రజల సహకారంతో మరింత సమర్ధవంతంగా కొనసాగుతాయని ఆశిస్తున్నామని తెలియజేసారు.

## పుట్టినరోజున సందర్భంగా పేదలకు నిత్యవసర సరుకులు పంపని చేసిన వైస్ సర్పంచ్ పైడిరాజు



**అచ్చుతాపురం, మే 9, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలోని నునపర్తి పంచాయతీకి చెందిన వైస్ సర్పంచ్ యాంౖడ పైడిరాజు తన పుట్టినరోజును వినూత్నంగా, సేవా కార్యక్రమాలతో జరుపుకున్నారు. చోడపల్లి గ్రామంలోని బేడ, బుడగ జంగాల కాలనీలో నివాసముంటున్న నాలుగు పేద కుటుంబాలు ఇటీవల ఆరోగ్య సమస్యలతో పనిలోకి వెళ్లలేని పరిస్థితిలో జీవిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పైడిరాజు, తాను “ఉన్నాను” అనే భావంతో ముందుకొచ్చి, ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, నెలకు సరిపడిన నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.ఇంతటితో ఆగకుండా, చిత్తూరు జిల్లా నగరిలోని హెూమ్ చిల్డ్రన్ అనాథ ఆశ్రమానికి ప్రతి నెల రూ.1000 చొప్పున సహాయాన్ని అందిస్తానని తెలిపారు. తన పుట్టినరోజును కుటుంబంతో కలిసి అనాథ ఆశ్రమాల్లో గడుపుతున్నానని పేర్కొన్నారు. “పుట్టినరోజున ఖర్చులు పెట్టడం కన్నా, అవసరమైన వారికి చేతనైనంత సహాయం చేయడమే నిజమైన ఆనందం,” అని పైడిరాజు హృదయంగా చెప్పారు. అలాగే, తన పిల్లల పుట్టినరోజులను కూడా ఆశ్రమాల్లోనే జరిపే సాంప్రదాయం పాటిస్తున్నట్లు వివరించారు.సామాజిక స్పృహతో ముందుండే ప్రజాప్రతినిధిగా పైడిరాజుకు గ్రామస్థాయి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## బాల్య వివాహాలు ను ప్రోత్సహించవద్దు

**– బాలల పరిరక్షణ సమితి ప్రతినిధి లోవరాజు**



**గొలుగొండ, మే 9, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలంలో గల చీడిగుమ్మల అంగన్వాడి సెంటర్లోబాల్య వివాహాలను ప్రోత్సహించ వద్దని అనకాపల్లి జిల్లా బాలల పరిరక్షణ సమితి ప్రతినిధి లోవరాజు విజ్ఞప్తి చేశారు. గురువారం చిడిగుమ్మల అంగన్వాడి స్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం పై నిర్వహించిన అవగాహన సదస్సులో లోవరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహాల వల్ల జరిగే అనర్ధాలను వివరించారు. బాలికలను ఉన్నత విద్యావంతులుగా చేయాలని సూచించారు. బాలికల ఆరోగ్యంపై వారి చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే వారు ఉన్నత స్థాయిలో ఉంటారని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాఘవ సూపర్వైజర్, హెల్త్ డిపార్ట్మెంట్ సత్యవతి, కే చిట్టమ్మ, కే రమణమ్మ ఏఎన్ఎం, సుధా ఎం ఎల్ హెచ్ పి, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు



**మునగపాక, మే 10, మేజర్ న్యూస్:** మండలం లో మల్లవరం గ్రామం లో హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేష అవగాహన సదస్సు కార్యక్రమం పాడి రైతులు అందరితో నిర్వహించారు, ఈ సందర్భంగా మేనేజర్ శేషు, హెరిటేజ్ డైరీ డాక్టర శ్యామ్ సుందర్ పాలల్లో మెలికల గురించి పూర్తిగా వివరించడం జరిగింది అదే విధంగా 30 పాడి పశు వులకు ఉచిత వైద్య శిబిరం చేయడం జరిగింది 20 పాడు పశువులకు డి వార్మింగ్ చేయడం జరిగింది రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు మల్లవరం HPC సెంటరలో అధిక పాలు సరఫరా చేస్తున్న రైతులకు సన్మానం చేశారు ముగ్గురు పాడి రైతులను ఎంపిక చేసి మొదట బహుమతి అప్పికొండ ఆదిలక్ష్మి రెండు బహుమతి పూసల శేష మూడు బహుమతి ఇందల లక్ష్మి కి బహుమతులు అందజేయడం జరిగింది అదే విధంగా హెరిటేజ్ డైరీ మేనేజర్ చేతుల మీదుగా సన్మానం చేశారు వెటర్నరీ అసిస్టెంట్ రాము, ఎస్ నర్సింగరావు, ఈశ్వర్ రావు, లక్ష్మీ, తాతారావు రాము, సన్యాసిరావు సూరిబాబుమొదలైన రైతులు పాల్గొన్నారు.

## ఏపీ ఈపీడీసీఎల్ నూతన డైరెక్టర్లకు స్వాగతం పలికిన ఈ బీ సి ఇ డబ్ల్యు అసోసియేషన్



**నర్సీపట్నం టౌన్, మే 9, మేజర్‌న్యూస్:** ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నూతన డైరెక్టర్లుగా పదవీ బాధ్యతలు చేపట్టిన టీ వీ సూర్యప్రకాష్, శ్రీమతి టీ వనజ లను ఎలక్ట్రిసిటీ బ్యాక్ వార్డ్ క్లాసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ ఆపరేషన్ డైరెక్టర్ గా టీవీ సూర్యప్రకాష్, ప్రాజెక్ట్ ల డైరెక్టర్ గా టీ వనజ ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు ఎప్పటిలాగానే తమ వంతు సహకారాన్ని అందించాలని యూనియన్ ప్రతినిధులు డైరెక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ డిస్కం కార్యదర్శి సంపంగి రామకృష్ణ, రీజనల్ కార్యదర్శి కె.వి త్రినాధరావు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏ పి ఐ ఐ సి సజ్జలో సుమారు 13.17 కోట్లతో పరిశ్రమలు అభివృద్ధి పార్కుకు శంకుస్థాపన



**అచ్చుతాపురం, మే 9, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ ఏరియాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలోనూ ఇండస్ట్రియల్ నూతనంగా పార్కును ఏర్పాటు చేయనున్నది ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా రాంపల్లి మండలం ఏపిఐసి సజ్జలో సుమారు13.17 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలోని ఇండస్ట్రియల్ పార్కులో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చెందే విధంగా ఉండేందుకు శుక్రవారం ఎమ్మెల్యే సుందర విజయకుమార్ ప్రారంభించారు. అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుడుల నిర్మాణాలకు బొత్స ఆర్థిక వితరణ



**పూసపాటిరేగ, మే 9, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గంలో విపత్కర పరిస్థితులు సంభవించిన,గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టిన తానున్నానంటూ ఆర్థిక సాయం చేసే వారిలో ముందు వరసలో ఉన్న నేత బొత్స చైతన్య అని చెప్పకనే చెప్పవచ్చును. నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో మమేకమవుతూ రాజకీయంగా ఒక ఇమేజ్ను సంపాదించుకున్న బొత్స లక్ష్మణరావు తండ్రి అనుసరించిన బాటనే వారసత్వంగా తనయుడు చైతన్య కూడా అనుసరిస్తున్నారు. ఇప్పటికే ప్రతివాడు పంచాయతీలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి భారీగా నగదు తో పాటు నిత్యవసర వస్తువులను బాధిత కుటుంబాలకు చైతన్య అందజేశారు.తాజాగా గోవిందపురం పంచాయతీ శివారు గ్రామమైన గులివెందల పేటలో గుడుల నిర్మాణాలకు ఆర్థిక సాయం చేయాలంటూ చైతన్యను గ్రామ పెద్దలు యువకులు ఆశ్రయించగా చైతన్య స్పందించారు.గ్రామంలో శ్రీ పైడితల్లమ్మ,శ్రీ దుర్గమ్మ,,శ్రీ బంగారమ్మ గుడుల నిర్మాణాల గాను రూ.50 వేల నగదును గ్రామ పెద్దలు యువకులకు బొత్స చైతన్య చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పెర్ల సర్పంచ్ సెంకాబత్తుల సత్తిబాబు పాల్గొన్నారు.

## ఇన్స్ట్రకర్లను కిట్లు పంపిణీ బాధ్యతల నుండి తొలగించాలి



**మెరకముడిదాం మే 9 మేజర్ న్యూస్:** సర్వే పల్లి రాదా కృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ బాధ్యతలు నుండి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్నును తొలగించి వారి స్థానంలో సూపర్వైజర్లు గా మాత్రమే ఉపయోగించాల ని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి. రాంబాబు, జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి. రవీంద్రనాథ్ నాయుడులు సంయుక్తంగా ఇచ్చిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం మెరకముడిదాం మండలం చెల్లాపురం గ్రామంలో వీరిరివురు నేతలు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ బాధ్యతలు నుండి పార్ట్ టైమ్ ఇన్స్టక్టర్లను తొలిగించి సూపర్వైజర్లు గా మాత్రమే వినియోగించాలని అలాగే వారికి ప్రతిరోజూ ఇచ్చే గౌరవ వేతనాన్ని పెంచవలసిందిగా కోరారు. ఈ విషయాన్ని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ గాదె. శ్రీనివాసులు నాయుడు గారి ద్వారా ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకుని వెళతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పిఆర్టియు రాజాం నియోజకవర్గ ఇంచార్జి ఎస్ పైడిరాజు పిఆర్టియు మండల అధ్యక్షుడు ఆర్. సింహాద్రి మరియు పిఆర్టియు నాయకులు ఆల్తి. శ్రీహరిరావు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బేబినాయన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్



**బొబ్బిలి,మే 9, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రజాదర్బార్ నిర్వహించారు. పలు మండలాలు నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే గ దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే, నియోజకవర్గ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి గతంలో మంజూరు అయిన నిధులు గురించి ఆర్& బీ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటితో పాటు అదనంగా పినపెంకి – ఆకులకట్ట మధ్య రోడ్డు నిర్మాణానికి రూ2.90 కోట్లు మంజూరు అయినట్లు ఆర్&బీ అధికారులు ఎమ్మెల్యే కి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ అమరావతి వెళ్ళినప్పుడు ఆర్&బీ శాఖ మంత్రి ని కలిసి వీలైనంత త్వరగా నిధులు విడుదలయ్యేలా ప్రయత్నిస్తానని తెలిపారు.

## కొత్త రేషన్ కార్డులను దరఖాస్తు చేసుకోండి



**పూసపాటిరేగ, మే 9, మేజర్ న్యూస్:** మండలంలోని గ్రామ సచివాల పరిధిలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దారు తాడి గోవింద ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కొత్త రేషన్ కార్డులను దరఖాస్తు చేసుకునేందుకు అదేవిధంగా రైస్ కార్డులో కొత్తగా సభ్యులు చేర్చుకునేందుకు, ఒక రేషన్ కార్డ్ నుంచి ఆ కార్డులో పెళ్లి అయిన వారు ఉంటే విభజించి కొత్త రాసిన కార్డులో ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్డును సురేందర్ అవకాశం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. రేషన్ కార్డులో చిరునామాలు మార్పు చేసుకొనేందుకు, అదేవిధంగా రేషన్ కార్డులో తప్పులు ఉన్న వాటిని ఆధార్ సీడింగ్ ద్వారా సరి చేసేందుకు ప్రభుత్వ అవకాశం కల్పించిన విషయాన్ని తెలిపారు. గ్రామ సచివాల పరిధిలో ఉన్న వారు సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు గ్రామ సచివాల పరిధిలో ఉన్న విఆర్ఓ ను గానీ తాసిల్దారును గాని సంప్రదిస్తే సందేహాలను నివృత్తి చేస్తామని తాసిల్దార్ గోవిందా ఓ ప్రకటనలో తెలిపారు.

## బాల్య వివాహాలపై అవగాహన ఉండాలి



**బొబ్బిలి, మే 9: మేజర్ న్యూస్:** బాల్య వివాహాలపై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని సూపర్ వైజర్ సిహెచ్ అరుణ కుమారి తెలిపారు.ఈ మేరకు శుక్రవారం కిషోర్ వికాసం ప్రోగ్రాం అన్ని సచివాలయంలో జరిగినది. అందులో భాగంగా మూడవ సెషన్ లో బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల నష్టాలేమిటి వివాహం చేసిన వారికి చట్టపరంగా ఎటువంటి చర్యలు తీసుకుంటాము మొదలగు విషయాల గురించి వీడియో ద్వారా చూపించడం జరిగింది. మల్లంపేట సచివాలయంలో హాజరైతిని సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ అరుణ్ కుమారి. మహిళా పోలీస్. ఏఎన్ఎం. ఆశ. ఆర్పీలు. అంగన్వాడీ టీచర్స్ హాజరయ్యారు.




## సరిహద్దుల్లో ఉగ్రవాద సంస్థలు లేకుండా చూడాలి : గద్దె



**చీపురుపల్లి మే 9 మేజర్ న్యూస్:** దేశ సరిహద్దుల్లో పాతుకుపోయిన ఉగ్రవాద సంస్థలను సమూలంగా నాశనం చెయ్యాలని, పాకిస్తాన్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలన్నీటిని మట్టుపెట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు ప్రభుత్వాన్ని కోరారు. ఆపరేషన్ సింధూర ద్వారా ఉగ్రవాదులను మట్టు పెడుతున్న సైనికులకు ఆర్మీ దుస్తులలో సంఘీభావం తెలియజేస్తూ జాతీయ పతాకంతో సెల్యూట్ చేస్తూ మేరా భారత్ మహాన్, జై హింద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు గతంలో పార్లమెంటు, ముంబై హొటల్ పైన పలుమార్లు దాడులు చేశారన్నారు. భారత ప్రభుత్వం పై పాకిస్తాన్ పలుమార్లు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నప్పటికీ ఆ సంఘటనలను మళ్లీమళ్లీ పునరావృతం చేశారన్నారు. శాంతి స్వభావంతో భారత ప్రభుత్వం చేస్తున్న ఆలోచనను చేతగానితనంగా తీసుకోవడం వలన పాకిస్తాన్ ప్రభుత్వం ప్రస్తుతం తగిన శాస్తి అనుభవిస్తుందని ఆయన అన్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్ భారీ యుద్ధ నౌక ద్వారా తాజాగా సుదర్శన చక్ర పేరుతో ఉగ్రవాద సంస్థల పైన జరుపుతున్న దాడులు హర్షణీయమన్నారు. పాకిస్తాన్ మొత్తానికి 40 ఉగ్రవాద సంస్థలు 40 వేల మంది ఉగ్రవాదులు భారతదేశ దేశం పై దాడులకు పాల్పడుతున్నారన్నారు. మౌలాన్ మసూద్, అజీర్ అఫీద్ జాకీద్ ఇబ్రహీం, వంటి ఉగ్రవాదులకు దావూద్ ఇబ్రహీం వంటి ఆర్థికవేత్తలు సహకారం అందజేస్తూ భారతదేశం పై దాడులకు ఉసుగల్పుతున్నారన్నారు. సింధూర వన్, టూ ఆపరేషన్ల ద్వారా ఇప్పటికే 24 నిమిషాల్లో 25 ఫిరంగలను ఉపయోగించి ఉగ్రవాద సంస్థలను నేలకూల్చారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వంటి భారతమాత బిడ్డను దేశానికి ప్రధానమంత్రిగా అందజేసినందుకు ఆమె తల్లి హీరా బేన్ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో జరిగిన కార్గిల్ యుద్ధ సంఘటనలను గుర్తు చేస్తూ మరో మూడు నాలుగు నెలల్లో ఎన్నికలు పెడితే కూటమి ప్రభుత్వానికి 450 ఎంపీ స్థానాలు గెలుచుకోవడం తద్యం అని ఈ సందర్భంగా గద్దె అన్నారు. ఆపరేషన్ సింధూర ద్వారా ఇద్దరు మహిళలే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం అభినందనీయమన్నారు. పాకిస్తాన్ ప్రయోగించిన తొమ్మిది మిస్సైల్స్ ను ఆకాశంలోనే ఐఎన్ఎస్ విక్రాంత్ భారీ నౌక యుద్ధ విమానం ద్వారా అంతమొందించడం భారత సైనిక దళానికి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి విసినగిరి శ్రీనివాసరావు, కలిశెట్టి సత్యనారాయణ, మీసాల ఎల్లం నాయుడు, లాయర్ సూర్యనారాయణ, గుంటూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## లేబరుకోర్టు తీర్పును అనుసరించి కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు చేయాలి



**నెల్లిమర్ల, మే 9, మేజర్ న్యూస్:** లేబరు కోర్టు తీర్పును అనుసరించి నెల్లిమర్ల జూట్ మిల్ కార్మికులకు తక్షణమే గ్రాట్యూటీ చెల్లింపులు చేయాలని బిజెపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి బూర్లే శ్రీధర్ డిమాండ్ చేశారు. నెల్లిమర్ల డిప్యూటీ తహశీల్దార్ రవిశంకర్ శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ తో కలిసి ఆయన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 మంది జూట్ కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు చేయాలని లేబరు కోర్టు ఆదేశాలు ఇచ్చి ఎదాదిన్నరైనా అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే ఇందులో ఇద్దరు జూట్ కార్మికులు కాలం చెల్లారని ఆవేదన వ్యక్తం చేశారు.

జూట్ యాజమాన్యం సకాలంలో గ్యాట్యూటీ చెల్లింపులు చేయకపోవడం వల్ల కార్మికుల పిల్లలకు పెళ్లిళ్లు చేయలేని దుస్థితి ఎర్పడిందని చెప్పారు. అనంతరం తహశీల్దార్ సుదర్శనరావుని కలిసి బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ కార్మికుల సమస్యలను వివరించారు. గ్రాట్యూటీ చెల్లింపులు చేయకుండా తాత్సారం చేస్తున్న మిల్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రాట్యూటీ చెల్లింపులకు యాజమాన్యానికి సమయం ఇవ్వబట్టే ఈ పరిస్థితికి వచ్చిందని చెప్పారు. సమస్య పరిష్కరించకుంటే కార్మికులు జూట్ మిల్ గెస్టు హౌస్ ని ఆక్రమిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చందక గోవిందరావు, నాయకులు దోమ నాగార్జున, వెలిచేటి రమేష్ బాబు, కార్మికులు పాల్గొన్నారు.




## ప్రజా ఫిర్యాదులు (పబ్లిక్ గ్రీవెన్స్ ) పెండింగ్ ఉండరాదు

- జిల్లా ఎస్ పి కెవి మహేశ్వర రెడ్డి
- వారంలో రెండు రోజులు ప్రజా ఫిర్యాదులు నమోదు,పరిష్కార వేధిక నిర్వహణ



**పలాస, మే 9, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని,ఆయా ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా ఎస్ పి కె.వి.మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషను లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ప్రజలు వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖా ముఖి మాట్లాడి,ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.పబ్లిక్ గ్రీవెన్స్ లో వచ్చే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక ద్వారా పంపించాలని ఎస్పి తెలిపారు.కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో గల ప్రజలు ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషనులో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్ పి మహేశ్వర రెడ్డి కోరారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోండి

-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, మే 9, మేజర్‌న్యూస్:** జిల్లాలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మిషన్ వాత్సల్య పథకం అమలుపై కలెక్టర్ కార్యాలయంలో జరిగిన బాలల సంక్షేమ, రక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనాథలు, డ్రాప్ అవుట్ బాలలు, కార్మికులుగా పని చేస్తున్న చిన్నారులను గుర్తించి పునరావాసం కల్పించాలన్నారు. గ్రామ/వార్డ్ సచివాలయాల పరిధిలో బాల్య వివాహాల సమాచారం లభించిన వెంటనే ఆ వివాహాలను నిలిపివేసి, సంబంధితులపై కేసులు పెట్టాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి శాఖ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీ, ట్రాఫికింగ్, డ్రగ్స్, దోపిడీ లాంటి అంశాలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. బాధిత బాలికలకు వన్ స్టాప్ సెంటర్ల ద్వారా తక్షణ ఆశ్రయం, చికిత్స, న్యాయ సహాయం కల్పించాలని, కేసులపై మహిళా పోలీసులు నిరంతరం ఫాలో అప్ చేయాలన్నారు. డ్రాప్ అవుట్ బాలికల సమస్యలపై డీఈఓ, కర్మాగారాల్లో పనిచేస్తున్న బాలికల విషయమై లేబర్ కమిషనర్ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఆరు నెలలకు జిల్లా స్థాయిలో కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో పీడీ శాంతి , డాక్టర్ అనిత, సీఈఓ శ్రీధర్ రాజా, పీడీ కిరణ్ కుమార్,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, చైల్డ్ లైన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, మే 9, మేజర్ న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితంలో ఎంతో మంది నిరుద్యోగులు తన వద్దకు వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరడం జరిగిందని ఆ అవకాశాలని వారికి అందిపుచ్చుకునే విధంగా చర్యలు తీసుకున్నానని వివరించారు.అయితే చిన్న ఉద్యోగులుగా మాత్రమే పరిశ్రమలు తీసుకుంటున్నాయని దానివల్ల తమకు ప్రయోజనం లేకుండా పోయిందంటూ ఎంతోమంది తన వద్ద వాపోయారని పేర్కొన్నారు. ఈ క్రమంలో తన దృష్టిలో వచ్చిన పలువురు నిరుద్యోగులకు తగు సూచనలు ఇస్తూ ఏ ఉద్యోగానికైనా అనుభవం కావాలని కోరుతారని ముందుగా చిన్న ఉద్యోగమైన చేసినప్పుడే అనుభవం కలుగుతుందని వివరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఈ ఆర్థిక సంవత్సరంలో గత మూడు నెలలు నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 1327 మంది ఉద్యోగాలను పలు పరిశ్రమలో పొందారని ఆయన గుర్తు చేశారు. జాబ్ మేళాలో ప్రతి ఒక్కరు ఏదో ఒక పరిశ్రమలో చేరాలని తద్వారా భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# అకాడమీ పేరుతో విద్యార్థులకు వేధింపులు..!

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మదన్
- పేటలో విద్యార్థి పై విచక్షణ రహిత దాడి
- ఆందోళన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు






**నరసన్నపేట, మే 9, మేజర్‌న్యూస్:**నరసన్నపేట పట్టణంలోని గాంధీ నగర్ నాలుగో వీధిలో నిర్వహిస్తున్న కుందనా నవోదయ, సైనిక స్కూల్ కోచింగ్ సెంటర్ (కే ఎన్ ఎస్ అకాడమీ )లో ఒక విద్యార్థికి గురువారం ఉపాధ్యాయుడు విచక్షణారహితంగా కొట్టడంతో తల్లిదండ్రులు, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మదన్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులను శుక్రవారం నిలదీశారు. చదువుల పేరిట విద్యార్థులను మానసికంగా శారీరకంగా ఉదయము నుండి సాయంత్రం వరకు హింసించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, కోచింగ్ సెంటర్ కు అనుమతులు లేకుండా నిర్వహించడం పట్ల విద్యాశాఖ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. విద్యాశాఖ అధికారులు మాత్రం కోచింగ్ సెంటర్ లో జరుగుతున్న సంఘటన మా పరిధిలోకి రాదని చేతులెత్తేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు అకాడమీలు, టెక్నో, ఐఐటి, కోచింగ్ సెంటర్లు పేరిట విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ విద్యార్థులను విచక్షణా రహితంగా హింసించడం, అధికమైన ఫీజులు వసూలు చేయడం, పుస్తకాలకు అదనంగా డబ్బులు డిమాండ్ చేయడం. అధికమైన ట్యూషన్ ఫీజులు వసూలు చేయడం. అనుమతులు లేని విద్యాసంస్థలను నిర్వహించడం ఒక్క నరసన్నపేట లోనే కొనసాగుతుందని, రాష్ట్రంలో జిల్లాలో మరెక్కడా ఇలాంటి పరిస్థితులు లేవని విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ కొనసాగుతుందని, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదన్ ఆవేదన వ్యక్తం చేశారు.**సంఘటన వివరాలు::** ఈదులవలస గ్రామానికి చెందిన ముద్దాడ శ్రీకర్ తనకు ఉపాధ్యాయుడు విచక్షణారహితంగా కొట్టడం, దుర్భాషలాడడం విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయగా శుక్రవారం ఉదయం కోచింగ్ సెంటర్ కు విద్యార్థి తండ్రి ముద్దాడ శ్రీనివాస్ వెళ్లి తన కుమారుడను విచక్షణారహితంగా కొట్టి హింసించిన సంఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, ఇలాంటి ఘటనలో పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకు సాగుతామని అన్నారు. చిన్నపిల్లలను మానసికంగా, శారీరకంగా ఇంతలా హింసించడం, నోటికొచ్చినట్టు దుర్భాషలాడడం, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పట్ల హీనంగా మాట్లాడడం, విద్యార్థినీ విద్యార్థుల పట్ల అసభ్యకర ప్రవర్తన, ఈ అకాడమీలో కొనసాగుతుందని శ్రీనివాస్ ఆవేదనను వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరో విద్యార్థికి ఎలా జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, గతంలో కూడా ఇటువంటి సంఘటనలు ఈ సంస్థలో జరిగాయని, విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టడం, తిట్టడం బాలల హక్కులను విద్య హక్కులను ఉల్లంఘించడమే అని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.**అనుమతుల లేని అకాడమీ ::** నరసన్నపేట పట్టణంలో కోచింగ్ సెంటర్ పేరిట ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సంస్థపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల విద్యార్థులపై ఇటువంటి విపరీత ధోరణులు జరుగుతున్నాయని, రాత్రనకా పగలనకా చదువుల పేరుతో బాలల హక్కులను, విద్యాహక్కులను ఉల్లంఘిస్తూ లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రస్తుత కోచింగ్ సెంటర్లో 30 వేల రూపాయల ట్యూషన్ ఫీజు, 60 వేల రూపాయలు హాస్టల్ ఫీజు, అదనంగా సైనిక్ స్కూల్ కు మరో పదివేలు, పుస్తకాలు రేటు అదనంగా వసూలు చేస్తున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మదన్ తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది మంది విద్యార్థులు చేర్పించుకుంటూ, ప్రభుత్వ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ, విద్యార్థుల పేర్లు ప్రభుత్వ పాఠశాలల్లో నడుపుతూ కోచింగ్ సెంటర్లకు విద్యార్థులను పంపుతున్న ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఉన్నంతకాలము ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతూనే ఉంటాయని, నరసన్నపేటలో కోచింగ్ సెంటర్ నిర్వహణ చూసిన తర్వాత ఇక్కడ జరుగుతున్న సంఘటన పట్ల ఆశ్చర్యము ఆందోళన కలుగుతుందని, ఈ అంశాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామని, విద్యార్థి హక్కులను పరిరక్షించే బాధ్యత మరిచి బాధ్యతలనుంచి దూరంగా పారిపోతున్న అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మదన్ అన్నారు. అనుమతి లేని సంస్థలో హాస్టల్ కూడా నడపడం మరోవిడ్డూరం. ఎటువంటి వసతులు లేకుండా పదుల సంఖ్యలో విద్యార్థులను చిన్నచిన్న రూముల్లో బంధించి వారిని మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను శారీరకముగా మానసికంగా చిత్రహింసలకు గురి చేస్తున్న ఇటువంటి కోచింగ్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు చేపట్టాలని ఏబీవీపీ కార్యకర్తల డిమాండ్ చేశారు. **ఎంఈఓ వివరణ :**ఈ సంఘటనపై ఎంఈఓ కి వివరణ అడగ్గా కోచింగ్ సెంటర్ పేరిట జరుగుతున్న సంఘటన తమ దృష్టికి వచ్చిందని, పరిశీలించి చర్యలు చేపడతామని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పేర్లు నడుపుతూ, కోచింగ్ సెంటర్లలో విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్న సంఘటనలపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు చేపడతామని అన్నారు. వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించడం సరికాదని, పలుమార్లు విద్యాసంస్థలు హెచ్చరించడం జరిగిందని తనిఖీలు నిర్వహించి చర్యలు చేపడతామని మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు అన్నారు.

# నగర పరిశుభ్రత, సుందరీకరణకు ప్రాధాన్యతనివ్వాలి: మేయర్



**విశాఖపట్నం, మే 9, మేజర్ న్యూస్:** విశాఖ నగర పరిశుభ్రతకు, సుందరీకరణకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఆర్కే బీచ్ లో బీచ్ క్లీనింగ్ యంత్రాన్ని స్వయంగా నడిపి, వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎంతో సుందరమైన విశాఖ నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, అలాగే విశాఖకు సు విశాలమైన సాగర తీరం ఉందని ఎంతోమంది పర్యాటకులు, సందర్శకులు విశాఖ నగరానికి వస్తూ ఉంటారని, వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు విశాఖ సాగర తీరాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రాధాన్యత నివ్వాలని అధికారులకు సూచించారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ లో బీచ్ క్లీనింగ్ యంత్రంతో శుభ్రం చేసే వాహనాల పనితీరును, విధానాన్ని పరిశీలించడంతోపాటు స్వయంగా బీచింగ్ క్లీనింగ్ వాహనాన్ని మేయర్ నడిపారు. సాగర తీరంలో అపరిశుభ్రతకు తావివ్వకుండా నిత్యం పారిశుద్ధ్య కార్మికులచే వ్యర్థాలను తరలించి ఆ ప్రదేశాలను పరిశుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని, అలాగే వ్యర్థాలు వేయకుండా సందర్శకులు కు, పర్యాటకులకు దుకాణదారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రజారోగ్యపు అధికారులు, పారిశుద్ధ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంట్లకు విశ్వ దాత పురస్కారం



**విశాఖపట్నం, మే 9, మేజర్ న్యూస్:** దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు దాతృత్వం, త్యాగం, దేశభక్తి నేటి తరానికి ఆదర్శనీయమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కూన రాంజీ అన్నారు. కృష్ణా జిల్లా పామర్రు మండలం, ఎలకుర్రులో విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ స్థాయి విశ్వదాత అవార్డును విశాఖపట్నంకు చెందిన సీనియర్ పాత్రికేయులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు కు వీసీ రాంజీ, పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార రాజాలు చేతులు మీదుగా ప్రధానము చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా వీసీ కూన రాంజీ, ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా లు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకాలంలో కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు గాంధీజీ అడుగు జాడలో నడిచారన్నారు. వందేళ్ల క్రింద శ్యామల పాఠశాల ఏర్పాటు చేసి అందరికి విద్య అందించారన్నారు.. అలాగే అమృతాంజన్ సృష్టి కర్తగా, ఆంధ్ర పత్రిక వ్యవస్థాపకులుగా స్వాతంత్ర పోరాటం లో నాగేశ్వరరావు ఎంత గానో సేవలు అందించారని కొనియాడారు.. సేవా గుణాన్ని పుణికిపుచ్చుకున్న వారి వంశీయులు నేడు మానసిక దివ్యాంగుల కోసం కేడీబీ ట్రస్టుని ఏర్పాటు చేసి ఉచితంగా విద్య, వైద్య సౌకర్యాలు అందించడంతోపాటు పలు వృత్తి విద్యాకోర్సుల్లో ఎంతో మందికి శిక్షణ ఇస్తున్నారని కొనియాడారు..అదే కుటుంబానికి చెందిన విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు కాశీ నాధుని నాగేశ్వరరావు మాట్లాడుతూ అంతటి మహోన్నత వ్యక్తి పేరిట ప్రతీ ఏటా విశ్వ దాత అవార్డు అందిస్తున్నామన్నారు... ఈ అవార్డును ఇప్పటి వరకు ఎంతో మంది ప్రముఖులు కు అందించామని ఈ ఏడాది జర్నలిజం, సేవా రంగము లో విశాఖపట్నం జిల్లా సింహాచలం గ్రామం కు చెందిన గంట్ల శ్రీనుబాబుకు ఈ అవార్డు ను ప్రధానము చేయడం సంతోషం కలిగిస్తుంది అన్నారు.అవార్డు స్వీకరించిన అనంతరం గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ కాశీ నాధుని నాగేశ్వరరావు పంతులు అవార్డు తాను స్వీకరించడం పూర్వ జన్మ సుకృతం గా భావిస్తున్నట్లు చెప్పారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**బలిజిపేట మే 9 మేజర్ న్యూస్:** మండలంలో ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న తుమరడ . మిర్తివలస గ్రామాలలో ఎంపీడీవో ఏవీఎస్ రమణమూర్తి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ వేతన దారులతో ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన కొలతలు మేరకే పనులు చేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన నగదు చెల్లించడం జరుగుతుంది. పనుల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనగృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, మే 9, మేజర్ న్యూస్ :** పార్వతీ పురం మండలం అడ్డాపు శీల గ్రామంలోని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కాంక చంటి నూతన గృహప్రవేశానికి శుక్రవారం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర హాజరయ్యారు. ఆ నూతన గృహాన్ని పరిశీలించి ఆ నాయకులు కుటుంబానికి ఆశీస్సులు తెలియజేశారు. ఈకార్యక్రమానికి పార్వతీపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## అత్యంత వైభవంగా సాగిన శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథాయాత్ర



**బొబ్బిలి,మే 9: మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలలో భాగంగా సత్య సాయిబాబా వారి ముఖ్య సందేశాలైన ప్రేమ ,సేవలను సమాజంలో వ్యాప్తి చేయుటకు పుట్టపర్తి నుండి ప్రత్యేకంగా తయారు చేయబడిన సత్య సాయి ప్రేమ రథం రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా శుక్రవారం నాడు బొబ్బిలి పట్టణం చేరింది. ఈ రథాన్ని సత్య సాయి యువత బైక్ ర్యాలీతో ఆహ్వానించడం జరిగింది. స్థానిక సత్య సాయి మందిరాన్ని రంగవల్లికలతో అలంకరించారు .బొబ్బిలి డిఎస్పి శ్రీమతి భవ్యా రెడ్డి జెండా ఊపి రథాయాత్రను ప్రారంభించారు .రథంపై భక్తులు పూలవర్షాన్ని కురిపించారు. ఎండను సైతం లెక్కచేయకుండా బాల వికాస్ విద్యార్థుల వేద పఠనం, చెక్కభజన,కోలాటం, భక్తుల భజనలతో అత్యంత కోలాహలంగా ,వైభవంగా,భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ ఊరేగింపులో సత్య సాయి సంస్థల జిల్లా ప్రతినిధులు, స్థానిక సత్య సాయి సేవా సమితి కన్వీనర్ శ్రీ బేతనపల్లి లక్ష్మణరావు 1ం 8 సభ్యులు మరియు చుట్టుపక్కల భజన మండలుల నుండి భక్తులు పాల్గొన్నారు. రథాయాత్ర అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# డ్యూటీ చార్టులు వేయకపోతే ఆందోళన



**పాలకొండ, మేజర్ న్యూస్:** పాలకొండ డిపో ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం సాయి(కొండబాబు) కళ్యాణమండపంలో జరిగింది. ఈసమావేశంలో ముఖ్యఅతిథిగా ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు పాల్గొన్నారు.ఈసం దర్భంగా దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగుల రావల్సిన పదోన్నతలు కోసం,పెండింగు బకాయిలు కోసం,కొత్తబస్సులు కొనుగోలు,సిబ్బంది ని రిక్యూట్ మెంటు చేయాలని,సిబ్బందికి ఇటీవల హయ్యర్ పెన్సలో తలెత్తుతున్న పలు సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ఇ.యు రాష్ట్రకమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గోన్న మణ్యం జిల్లా అధ్యక్షులు యం.శ్రీనివాసరావు,కార్యదర్శి పి.సుందరరావు లు మాట్లాడుతూ పాలకొండ డిపోలో చాలా కాలంగా పెండింగు ఉన్న కండక్టర్లు,డ్రైవర్లు చార్టులు సినీయారిటీ ప్రకారం వేస్తామని డిపో మేనేజర్ హామి ఇచ్చికూడా ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్దంకావడంలేదని,అలాగే పాలకొండ డిపోలో పనిచేస్తున్న అసిస్టెంటు మేనేజర్ (ట్రాఫిక్) డిపోలో ఒక సంఘానికి నాయకుడిగా పనిచేస్తున్నారు.అలాగే పాలకొండ బస్సు కాంప్లేక్సులో సిసి కెమేరాలు లేక జేబు దొంగలు వీరంగం చేస్తున్నారు. బస్సుస్టాండులోకి ప్రవేటు వాహనాలు వస్తున్నా ఆర్టీసి మేనేజ్ పట్టించు కోకపోతే వెంటనే మెమోరాండం ఇచ్చి ఆందోళన బాట పట్టాలని నిర్ణయం జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో పాల్గోన్న జోనల్ కార్యదర్శి బాసూరికృష్టమూర్తి మాట్లాడుతూ డ్యూటీ చార్టుల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే విజయనగరం జోన్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారికి దృష్టికి తీసుకొనివెళ్తామని తెలిపారు. ఈసమావేశంలో, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి దుర్గారావు,డిపో ప్రెసిడెంట్ mv సాగర్, సెక్రటరీ, LDNaidu, v.v.ramana,u ch నాయుడు, B.R.కుమార్, B. రమణ m.k.rao,n.n.కూర్, బి జె రావు, అలీబేగు, రావు, పాత్రో,శరత్ కుమార్,నారాయణ, రవి, ఉమా, రమణ డిపో/గ్యారేజ్ కమిటీ నాయకులు, ముఖ్యకార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గోన్నారు.

## ఎంపిడిఓగా ఎల్ త్రినాధరావు బాధ్యతలు



**చీపురుపల్లి మే 9 మేజర్ న్యూస్: చీపురుపల్లి** మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా ఎల్ త్రినాధరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఈయన వంగర మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పరిపాలనాధికారిగా బాధ్యతలు నిర్వహించారు. పదోన్నతుల్లో భాగంగా చీపురుపల్లి ఎంపీడీవో గా చీపురుపల్లి బదిలీ పై వచ్చారు.

## త్రాగు నీరు, పారిశుధ్యపై సకాలంలో సిబ్బంది చర్యలు తీసుకోవాలి



**బొబ్బిలి, మే 9: మేజర్ న్యూస్:** వేసవి నా దృష్టిలో పెట్టుకొని త్రాగు నీరు కి ఇబ్బందులు లేకుండా చూడాలని డిఎల్ డిఓ ఎం. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి మండలం పారాది సచివాలయం ఆకస్మికంగా సందర్శించారు. బొబ్బిలి మండలం పారాది గ్రామంలో మెడికల్ సబ్ సెంటర్ పరిశీలించారు. బొబ్బిలి మండలంలో మెట్టవలస సచివాలయం సందర్శించిన డీఎల్డీవో ఎం కిరణ్ కుమార్ వెంట స్థానిక ఎంపీడీవో రవికుమార్ సిబ్బంది అందరూ ఉన్నారు.

# ఫ్లెక్సీ వివక్ష..! ఇదెక్కడి న్యాయం..!! కార్పొరేషన్‌కు ఇది తగునా..!!!





**విజయనగరం టౌన్ , మే 9, మేజర్ న్యూస్ :** నగరం పరిధిలో ఫ్లెక్సీల విషయంలో కార్పొరేషన్ యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. అధికారపక్షమైన తెలుగుదేశం పార్టీ నాయకుల ఫ్లెక్సీల విషయంలో ఒక మాదిరిగా, మిగిలిన రాజకీయ పక్షాల ఫ్లెక్సీల విషయంలో ఇంకో మాదిరిగా కార్పొరేషన్ లోని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇదెక్కడి న్యాయం అంటూ పలువురు కార్పొరేషన్ అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు. నగరం పరిధిలో సాధారణంగా ఎవరైనా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి కార్పొరేషన్ లో పట్టణ ప్రణాళిక విభాగం నుంచి అనుమతి పొందాలి. అదేవిధంగా నగరం పరిధిలో ఎక్కడెక్కడ ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేసిన వాటిని పరిశీలించి అనుమతి ఉన్నది లేనిది గమనించి వాటిని తొలగించే బాధ్యత కూడా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులదే. ఎవరెవరైతే అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారో వాటిని వెంటనే తొలగిస్తారు. సంబంధిత వ్యక్తులకు నోటీసు కూడా ఇస్తారు. ముందుగా ఎవరికి వారు తొలగించే అవకాశాన్ని కల్పించినప్పటికీ సంబంధిత వ్యక్తులు సకాలంలో తగు రీతిలో స్పందించకపోతే యంత్రాంగం రంగప్రవేశం చేస్తుంది. ఇటీవల కాలంలో నగరంలో రాజకీయ ఫ్లెక్సీలు లెక్కకు మిక్కిలి వెలిశాయి.ప్రధాన రహదారులకు ఇరువైపులా ప్రధాన కోడళ్ళలోనూ రాజకీయంగా ఫ్లెక్సీలు ఏర్పాటు జోరుగా సాగింది. సహజంగానే అధికార పక్షానికి చెందిన కూటమి నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరికి వాళ్ళు ఈ ఫ్లెక్సీలను పోటాపోటీగా ఏర్పాటు చేస్తున్నారు. అయితే కార్పొరేషన్ యంత్రాంగం కొంతమంది ఫ్లెక్సీలను మాత్రమే తీసేయడం చేస్తోంది. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఎక్కడా ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ఎన్ని రోజులైనప్పటికీ కూడా వాటి జోలికి మాత్రము అధికారులు వెళ్లడం లేదు. కాని అధికార పక్షంలో ఉన్నటువంటి జనసేన , బీజేపీ నేతల విషయంలోనే యంత్రాంగం వివక్ష చూపిస్తున్నారు. కూటమిలో భాగస్వాముల అయినప్పటికీ ప్రధానంగా జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలను, అలాగే వైకాపా నేతల ఫ్లెక్సీలను అధికారులు వదలడం లేదు. ఎక్కడ ఎక్కడ ఉన్నది వెతికి మరి తెలుసుకొని ఆ ఫ్లెక్సీలను పూర్తిగా తీసివేస్తున్నారు. విషయం తెలుసుకున్న వైకాపా , జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు లబోదిబో మంటున్నారు. అదే తెలుగుదేశం పార్టీకి చెందిన ఫ్లెక్సీలో జోలికి మాత్రము వెళ్లడం లేదు. ఇది గమనించి జనసేన నాయకులు కొందరు చొరవ తీసుకొని అధికారులను నిలదీసినప్పటికీ ఫలితం లేకపోతోంది. అర్ధం చేసుకోవాలని నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

## ఇదెక్కడి న్యాయం

కార్పొరేషన్ అధికారుల తీరుపై జనసేన, భారతీయ జనతా పార్టీ , వైకాపా నాయకులు నిరసనని, అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఫ్లెక్సీలు విషయంలో ఎందుకిలా వివక్ష చూపిస్తున్నారని అధికారులను ప్రశ్నిస్తున్నారు. తాము కూడా కూటమిలో భాగస్వాములమే కదా, కూటమి అధికారపక్షమే కదా అయినప్పటికీ కేవలం తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలకు మాత్రమే ఎందుకంత ప్రత్యేకమైన రక్షణ కల్పిస్తున్నారని ప్రశ్నిస్తున్న జనసేన, బీజేపీ నాయకుల మాటలు అరణ్య రోద ముగానే మిగిలాయి. వాళ్లు ఎక్కడ ఓ ఫ్లెక్సీ పెట్టిన మరుక్షణం అది మాయమవుతోంది. అదే తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ సామాన్య కార్యకర్త ఎక్కడ ఫ్లెక్సీ పెట్టిన అది చెక్కు చదవడం లేదు సరి కదా దానికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తున్నారు. బహుశా ఈ మేరకు అధికారులకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెత్తనం చెలాయిస్తున్న నేత నుంచి ప్రత్యేకంగా సూచనలు, ఆదేశాలు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. జనసేన, భారతీయ జనతా పార్టీ కూడా కూటమిలో భాగమేనని అలాంటిది సాక్షాత్తు తెలుగుదేశం పార్టీ నేతలే ఇలా వ్యవహరించడం ఏమిటది కూడా చర్చ జరుగుతోంది. చినికి చినికి గాలివానలా మారినట్లు ఈ వ్యవహారం ఇక్కడితో ఆగిపోకుండా ఎక్కడికి దారితీస్తుందో వేచి చూడాలి.

## థియేటర్స్‌లో 'జగదేకవీరుడు అతిలోకసుందరి' రీ రిలీజ్ హంగామా



**విజయనగరం టౌన్ , మే 9, మేజర్ న్యూస్ :** పద్మవిభూషణ్, డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి , అందాల తార శ్రీదేవి నటించిన "జగదేకవీరుడు అతిలోకసుందరి" సినిమా రిలీజ్ అయ్యి 35 సంవత్సరాలు పూర్తి చేసుకుని మళ్ళీ శుక్రవారం "రీరిలీజ్" అయిన సందర్బంగా.. మెగా అభిమానులు ఎన్ సీ ఎస్ థియేటర్ వద్ద శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనసేన నాయకులు గురాన అయ్యలు , థియేటర్ ఎండీ నారాయణం శ్రీనివాస్ , థియేటర్ మేనేజర్ ఫిల్మ్ శ్రీను, వ్యాపారవేత్త గోవింద్ చేతులమీదుగా కేక్ కటింగ్, మజ్జిగ చలివేంద్రం ,థియేటర్ స్టాఫ్ కు గొడుగులు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నేత గురాన అయ్యలు మాట్లాడుతూ టాలీవుడ్ ఎవర్ గ్రీన్ క్లాసిక్స్‌లో జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా ఒకటి అన్నారు..1990లో వచ్చిన ఈ సినిమా అప్పట్లో సంచలనాలకు మారు పేరైందన్నారు. కె. రాఘవేంద్ర రావు దర్శకత్వంలో చిరంజీవి హీరోగా వచ్చిన ఒక సోషియో ఫాంటసీ చిత్రమన్నారు. అప్పట్లో రూ.15 కోట్లు కలెక్ట్ చేసి ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసిందన్నారు. ఈ సినిమాను 4కె, 3ద ఫార్మాట్‌లలో రీ రిలీజ్ చేయడం విశేషమన్నారు ఇందుకోసం మేకర్స్ అక్షరాల రూ.8 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తుందన్నారు.రీ రిలీజ్ సినిమా కోసం ఇన్ని కోట్లు ఖర్చు పెట్టారంటే మాములు విషయం కాదన్నారు. ఇప్పటివరకు రీ రిలీజ్ అయిన ఏ సినిమాపై కూడా ఈ రేంజ్‌లో హైప్ క్రియేట్ అవ్వలేదన్నారు..గతంలో కంటే మెరుగైన అనుభూతితో 2డి, 3డి ఫార్మాట్లలో మళ్లీ థియేటర్లలో ఈ 'జగదేకవీరుడు అతిలోక సుందరి' చిత్రాన్ని ఎంజాయ్ చేయాలని అభిమానులకు పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు త్యాడ రామకృష్ణారావు(బాలు)ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత ప్రతినిధులు, జనసేన యువనాయకులు పిడుగు సతీష్, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, లోపింటి కళ్యాణ్, ముదిలి శ్రీనివాస్,ఎంటి రాజేష్,లంకపట్నం కుమార్,రామకృష్ణ,పత్రీ సాయికుమార్,నారంశెట్టి వెంకటరమణ,పవన్ కుమార్ , సీనియర్ మెగాభిమానులు పత్తిగిల్లి వెంకటరమణ, చిన్న, రాంకీ, మహేష్, కృష్ణారావు తదితరులతో పాటు భారీగా అభిమానులు పాల్గొన్నారు

## తీర్థయాత్రలకు, విహారయాత్రలకు దూరంగా ఉండాలి



**బొబ్బిలి, మే 9: మేజర్ న్యూస్:** ఆపరేషన్ సింధూర్ పేరుతో త్రివిధ దళాలు కలిసి తీవ్రవాదులపై విరుచుకుపడి మట్టుపెట్టిన సంగతి మన అందరికీ తెలుసు. ఇటువంటి సమయంలో దేశ ప్రజల రక్షణం కోసం మన సైన్యం రేయింబవళ్లు కాపలకాస్తూ, శత్రుసైన్యం దాడులనుంచి మనల్ని కాపాడుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రజలు విహారయాత్రలకు వెళ్తే, మన రక్షణ సైన్యానికి మరింత భారం అవుతుంది. అని నా భావన. మన నియోజకవర్గం నుంచి చాలామంది ముందస్తుగా విహారయాత్రలకు ఏర్పాట్లు చేసుకున్నారని నాకు సమాచారం తెలిసినందున, ఈ సమయంలో అది అంత సురక్షితం కాదు అని నా వ్యక్తిగత అభిప్రాయం.మీ అందరి ప్రతినిధిగా, మీ క్షేమం నాకు ముఖ్యం అని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు.కాబట్టి, మీ ప్రయాణాలపై పునరాలోచించమని ప్రజలను కోరారు.

## అలరించిన గుర్రం ఎడ్ల బండి పోటీలు



**లక్కవరపుకోట, మే 9, మేజర్ న్యూస్ :** మండలం లోని తలారి గ్రామంలో గల శ్రీ సత్యవమ్మ పేరంటాలు తీర్థం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పేరంటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ తీర్థం సందర్భంగా ఉదయం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు వీరి మొదటి బహుమతిగా 10 వేలు మొదలు కొని మొత్తం 10 బహుమతులు సీనియర్ జూనియర్ గ్రూప్ లుగా విభజించి అందజేసారూ సాయంత్రం జిల్లా స్థాయి గుర్రపు పరుగు పందాలు ఏండ్ల బండ్ల పరుగు పందాలు నిర్వహించగా వీటిని చూసేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్య లో తరలి వచ్చారు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జడ్పీ ఛైర్మెన్ మజ్జి శ్రీనివాసరావు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి మాజీ డి సి సి బి చైర్మన్ చినరామునాయుడు తదితరులు పోటీలను తిలకించి పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధనకు విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా మజ్జి శృనివాసరావు మాట్లాడుతూ ఈ రోజుల్లో బ్రతికి వున్నా తల్లి దండ్రుల్ని పిల్లలు పట్టించుకోవడం లేదని అటువంటిది బ్రతికున్న సమయం లో బాగా చూసుకోవడమే కాకుండా అకాల మరణం చెందిన తల్లికి గుడి కట్టి అమ్మ ను దేవత చేసి ఆమె పేరున గుమ్మడి సత్యన్నారాయన రామకృష్ణ సోదరులు చాలా గొప్ప మనసుతో ఎంతో మందికి ఆదర్శనంగా నిలుస్తున్నారని ప్రశంసించారు ఈ కార్యక్రమం లో వైసీపీ పార్టీ నాయకులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు సాయంత్రం కండక్టర్ ఝాన్సి గ్రూపు ఆధ్వర్యములో డాన్స్ అద్భుతంగా ప్రదర్శించారు.

## వడగాడ్పులకు గురి కాకుండా జాగ్రత్త తీసుకోండి



**తెర్లాం, మే 9, మేజర్ న్యూస్:** విపత్తుల నిర్వహణ సంస్థ ఇచ్చినటువంటి సూచన ప్రకారం ప్రజలు ఎండల తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తాసిల్దార్ జి హేమంత్ కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక రెవిన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాతావరణ మార్పిడి వలన వడగాడ్పులు ఎక్కువగా వీచే అవకాశం ఉందని అందుకు వీలైనంతవరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో వెళ్లకుండా ఇంటి దగ్గర ఉండాలని సూచించారు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో బయటికి వెళ్లాల్సి వస్తే తలకు టోపీ పెట్టుకోవాలని లేదా తెల్లటి రుమాలు కట్టుకోవాలని లేదా గొడుగు ఉపయోగించుకోవాలని అన్నారు .ఎక్కువగా మంచినీరు మజ్జిగ గ్లూకోజ్ నిమ్మరసం కొబ్బరినీరు ఓఆర్ఎస్ తాగాలని అందుకోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. రానున్న రోజుల్లో ఇదేవిధంగా వాతావరణం కొనసాగితే ఈ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలని పాటించాలని ఆయన కోరారు.

## తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన విలేకరులు



**కురుపాం, మే 9, మేజర్ న్యూస్:** నిన్న విజయవాడలో సాక్షి ఎడిటర్ ఆర్. ధనుజయ రెడ్డి నివాసంలోకి నగర పోలీస్ అధికారులు దౌర్జన్యంగా చొరబడి భయానక వాతావరణం కలిగించి, ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా వ్యవహరించారు. ప్రజా సమస్యలను ఎత్తి చూపే పత్రికలు, ప్రతినిధులు పై ఇలాంటి దాడులు అమానుసం. ఇలాంటి దాడులు భవిష్యత్లో జరుగకుండా, పత్రికల ప్రతినిధులకు రక్షణ కల్పించాలని కోరుతూ. కురుపాం తహసీల్దార్ రమణమ్మ కి వినతి పత్రం అందజేసిన కురుపాం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ ప్రతినిధులు అదేవిధంగా రాజకీయ నాయకులు ఎంపీపీ శెట్టి పద్మావతి వైసిపి కార్యకర్తలు విలేకరులపై దాడులను ఖండిస్తూ తాసిల్దార్ కు వినతులను అందజేశారు.

## ప్రజల కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, మే 9, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలను అందించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు మరడాన తవిటినాయుడు, రామారావు, చిన్న, సుబ్బలక్ష్మి, ఉన్నారు.

## నేడు ఉచిత స్త్రీల వైద్య శిబిరం



**బొబ్బిలి, మే 9: మేజర్ న్యూస్:** బొబ్బిలి రోటరీ క్లబ్ అద్వర్యం లో మరియు ఎన్ అర్ ఐ హాస్పిటల్ మరియు విశాఖ పట్నం ఒమేగా హాస్పిటల్ వారి సౌజన్యం తో నేడు శనివారం స్థానిక కళింగ వైశ్య భవనం నందు స్త్రీలకు ఉచిత వైద్య సుభిరం నిర్వహించనున్నట్లు రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు,క్లబ్ అధ్యక్షులు సిందిరి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో తెలియ చేసారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీల వ్యాధులైన రుతు క్రమ రుగ్మతలు, ఇన్ఫెక్షన్స్, హార్మోనుల అసమౌల్యత, ప్రత్యుత్పత్తి సమస్యలు, గర్భాశయ సంబంధమైన సమస్యలకు చికిత్స, సలహాలు, సూచనలు ప్రముఖ స్త్రీల ప్రసూతి వైద్యులు డాక్టర్ పి రామ్ కుమార్, డాక్టర్ ఏ శ్రావణి అంది స్తారన్నారు. వీటితో పాటుగా అవసరమైన వారికి ఉచితంగా కాన్సర్ స్క్రినింగ్ పరీక్షలు మోమోగ్రఫీ, పెప్ స్మిఎర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వైద్య శిబిరం ఉదయం 9.30 నుండి 1.30 వరకు నిర్వహిస్తామని తెలియ చేశారు. బొబ్బిలి పరిసర ప్రాంత మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా రోటరీ కమ్యూనిటీ చైర్మన్ గెంబలి శ్రీనివాసరావు తెలియచేసారు.

## 60 మంది గర్భిణీలకు ఉచిత భోజనాలు పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, మే 9, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి భజన మండలి, జియ్యమ్మవలస ఆధ్వర్యంలో శుక్రవారం స్వామి అనుగ్రహం తో శుక్రవారం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో 60మంది గర్భిణీలకు భగవాన్ శ్రీ సత్య సాయి మాత ప్రేమమృత ప్రసాదాన్ని అందజేశారు. ఈ భోజనాలను గుంట్రెడ్డి పోలి నాయుడు (మేస్త్రి, హాస్పిటల్ కాలనీ) మెటీరియల్ స్పాన్సర్ చేసి సేవచేయుడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి ప్రసన్న, హాస్పిటల్ స్టాఫ్, భజనమండలి సభ్యులు పాలొన్నారు.

## త్రివిధ దళాల విరోచిత పోరాటానికి సెల్యూట్



**గుమ్మలక్ష్మీపురం, మే 9 మేజర్ న్యూస్:** దేశం కోసం వీరోచితంగా పోరాటం చేస్తున్న త్రివిధ దళాలకు కురుపాం నియోజకవర్గ ప్రజల తరపున సెల్యూట్ చేస్తున్నామని ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. దేశానికి ఆపద వస్తే మేమున్నామంటూ రక్షణ కల్పిస్తున్న ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాలకు పాదాభివందనం చేస్తున్నామన్నారు. క్లిష్ట పరిస్థితులలో శత్రువులకు దీటుగా ఎదురు నిలబడి సమాధానమిస్తున్న సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలని పిలుపునిస్తూ, ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వర రావు, నాయకులు మరడాన తవిటి నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మన్యం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

### ఎమ్మెల్యే విజయచంద్ర





**పార్వతీపురం, మే 09, మేజర్ న్యూస్ :** పార్వతిపురం నియోజకవర్గంలో మంచి ప్రతిభ గల నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నారని, వారందరికీ వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆయా సంస్థల అధినేతలను కోరారు. శుక్రవారం స్థానిక భాస్కర్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పార్వతీపురం మన్యం జిల్లా వారి ఆధ్వర్యంలో వివిధ కంపెనీల వారు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మా మన్యం జిల్లా యువత అంతా చాలా రాయల్ గా ఉంటారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లయితే వారంతా సక్రంగా చేసుకుంటారని అన్నారు. యువత కూడా ఈ ఉద్యోగాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మన దేశానికి చెందిన ఎంతోమంది యువత వివిధ దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని మీరంతా ఈ ఉద్యోగం పూర్తిస్థాయిలో చేయాలని అన్నారు. నేను కూడా ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేశానని, అంచలంచలుగా ఎదుగుతూ ఈ స్థాయిలో ఉన్నానని, మీరు కూడా ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ విద్యాసంస్థల అధినేత చుక్క భాస్కరరావు, టిడిపి సీనియర్ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు, బోను దేవి చంద్రమౌళి, రవికుమార్, మజ్జివెంకటేష్, భాను ప్రసాద్, టిడిపి నాయకులు, కౌన్సిల్ సభ్యులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## పాంచాలిలో ఇంటింటా ప్రకృతి వ్యవసాయ విస్తరణ ప్రణాళిక

**పాచిపెంట, మే 9, మేజర్ న్యూస్:** గ్రామంలో రైతులందరూ తమకున్న విస్తీర్ణంలో కనీసం 10% ఈ సంవత్సరం ప్రకృతి వ్యవసాయం చేయాలని సర్పంచ్ యుగంధర్ పిలుపునిచ్చారు. మండలంలో పాంచాలి గ్రామంలో ఇంటింటికి నవ ధాన్యాలు కార్యక్రమంలో పాల్గొంటూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు వ్యవసాయ సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. భూసారం పెంపొందించాలంటే నవధాన్యాల ఉపయోగాలను వివరించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా ప్రకృతి వ్యవసాయానికి ఎలాంటి తోడ్పాటునైనా అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలంటే ప్రజా ప్రతినిధుల తోడ్పాటు చాలా అవసరమని రాబోయే రోజులలో గ్రామాలలో ప్రొజెక్టర్ల ద్వారా ప్రకృతి వ్యవసాయానికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పాచిపెంట మండలంలోని ప్రకృతి వ్యవసాయం చేసి విజయవంతమైన రైతుల విజయ గాథలను చూపిస్తామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి మొదటి మెట్టు నవధాన్యాలని రైతులందరూ తప్పనిసరిగా పంటకు ముందు




నవధాన్యాలను సాగు చేసి భూమిలో కలియదున్నాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి నవధాన్యాల ప్రాశస్యాన్ని వివరించారు ఉపాధి హామీ శ్రామికుల వద్దకు వెళ్లి ప్రకృతి వ్యవసాయానికి తోడ్పాటు అందించాలని, పెరటి కూరగాయలు పెంచుకోవాలని, ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామంలో సిఆర్పి తిరుపతి నాయుడు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదిబిల్లి శ్రీను ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బేబీనాయనకు ఫోటో బహూకరణ



**బొబ్బిలి,మే 09: మేజర్ న్యూస్:** ప్రముఖ చిత్రకారుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పల్ల పరిశి నాయుడు వేసిన తాండ్రపాపారాయుని చిత్రాన్ని శాసన సభ సభ్యులు ఆర్ వి ఎస్ ఆర్ కే రంగారావు కి ఆయన తరుపున ఆయన కుమారుడు రోహిణి కుమార్ కోటలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన చిత్రకారుడు పరిశినాయుడు,రోహిణి కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెంట మోహనరావు పాల్గొన్నారు.

# పాలన చేతకాని వైసీపీ నాయకులు: కిమిడి




**చీపురుపల్లి మే 9 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో పాటు అవాకులు చవాకులు పేలుతున్నారని శాసన సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకటరావు ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చేయడం చేతకాక గత పాలకులు అమరావతిని ముక్కలు ముక్కలుగా చేసిన సంఘటనను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. జరుగుతున్న అభివృద్ధికి అడ్డుపడకుండా ప్రతిపక్షాలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన హితువు పలికారు. ప్రపంచస్థాయిలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి అగ్రస్థానం కల్పించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వెంకట్రావు అన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అతి తక్కువ వ్యవధి లోనే గత వైసిపి పాలనలో పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలను పరిష్కరించామని, రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్ నందు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, గరివిడి మండల నాయకులు పైల బలరాం, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, రామచంద్రుడు, దాసరి శివ ప్రసాద్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**రామభద్రపురం, మే 9, మేజర్ న్యూస్:** బాల్య వివాహాలకు ప్రోత్సహించినా, చేసినా చట్టరీత్యా నేరమని ఎంపీడీవో రత్నం తెలిపారు. మండల పరిధిలోని కొట్టక్కి గ్రామంలో శుక్రవారం బాల్య వివాహంకు పాల్పడుతున్న కుటుంబానికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు వివాహాలు చేస్తే పోలీసు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే కిశోర బాలికలను చైతన్యవంతులను చేయడానికి ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తుందని తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో కవిటీలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రాజ్యలక్ష్మి, ఎస్ఐ వెలమల ప్రసాదరావు, సర్పంచ్ అప్పికొండ అనూరాధ, పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# రాయితీపై జీలుగ, కట్టె విత్తనాలు



**రామభద్రపురం, మే 9, మేజర్ న్యూస్:** మండలంలో రానున్న ఖరీఫ్ సీజన్కు రాయితీపై జీలుగ, కత్తె విత్తనాలు సరఫరా చేస్తున్నామని మండల వ్యసాయాధికారి వి. వెంకటయ్య తెలిపారు. మండల వ్యవసాయా కార్యాలయంలో శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్కు సంబంధించి ఈ విత్తనాలు సాగుచేయడం ద్వారా భూములు సన్నద్ధం చేసుకోవచ్చునని సూచించారు. అలాగే రైతన్న నేస్తం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పెట్టుబడి సాయంపై వివరాలు సేకరిస్తున్నామని, మండలంలో సుమారు 14 వేల మంది ఈ పథకానికి అర్హులుగా గుర్తించారని తెలిపారు. దీనిపై ఇప్పటికే గ్రామాలవారీగా జాబితాలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సునీత కూడా పాల్గొన్నారు.

# 11 నుండి వాడాడలో పైడితల్లిమ్మ గ్రామదేవత పండుగ

**బాడంగి,మే9, మేజర్ న్యూస్:** మండలంలోని వాడాడ గ్రామంలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు గ్రామ ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పైడితల్లమ్మ గ్రామ దేవత పండుగను వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ దేవత పండగ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు శుక్రవారం వారు సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ ముందుగా ఆదివారం మరిడమ్మ పండుగ జరపడం జరుగుతుందని సోమ మంగళ బుధవారాలు పైడితల్లమ్మ గ్రామ దేవత పండుగను వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు ఈనెల 20వ తేదీన ఉయ్యాల కంబాల అతి వైభవంగా నిర్వహిస్తున్నట్టు వారు అన్నారు ఈ సందర్భంగా పలు సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు ఈ పండుగను 15 సంవత్సరాల తర్వాత నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వారు తెలిపారు

# ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్: ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, మే 9, మేజర్ న్యూస్ :** ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, కాలువలు పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను పరిశీలించి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. అలాగే పార్వతీపురం పట్నంలోని పలు సమస్యలపై అందిన వినతులను పరిశీలించి వెంటనే ఆ సమస్య వద్దకు వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు.

# శ్రీ రాధాకృష్ణ మందిరంలో రామబాణం ధనుస్సుకు ప్రత్యేక పూజలు



**పార్వతీపురం, మే 9, మేజర్ న్యూస్ :** పార్వతీ పురం అయోధ్య బాలరా ముడు కోసం తయారు చేసిన ధనుస్సును శుక్రవారం పార్వతీపురం బెలగాం రైతు బజార్ వద్ద గల శ్రీ రాధాకృష్ణ మందిరం వద్ద వీటిని ఉంచి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా రామబాణం ధనుస్సును మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయోధ్య లో అయోధ్య-భాగ్యనగర్ సీతారామ సేవా ఫౌండేషన్ ద్వారా గత ఏడాదిన్నరగా ప్రతిరోజూ అన్నదానం చేస్తూ బాలరాముడి సేవలో చల్లా శ్రీనివాసశాస్త్రి అనే భక్తుడు 1కిలో బంగారం, 13 కిలోల వెం డితో చెన్నైలో తయారు చేయించిన రామబాణం ధనుస్సును దేశంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో, మఠాల్లో, పీఠాల్లో ఉంచి ప్రధానఅర్చకులు,మఠాధిపతిలతో, పీఠాధిపతులతో ప్రత్యేకమైన పూజలు చేయిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ రాధాకృష్ణ మందిరం కమిటీ సభ్యులు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు బత్తుల రమేష్, మంచిపల్లి శ్రీనివాసరావు మంచి పల్లి హరీష్ బత్తుల లక్ష్మణరావు మంచిపల్లి నరసింహమూర్తి సుంద్రు నాగు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి నిధులతో స్మశాన వాటికకు బోరు మంజూరు




**బొబ్బిలి, మేజర్ 9: మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే బేబీ నాయన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సీతయ్యపేట స్మశాన వాటికకు ఎంపీటీసీ నిధులతో బోరు మంజూరు చేయడం జరిగినది.ఈ మేరకు శుక్రవారం బోరును తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెన్నెల నాగరాజు ఎంపిటిసి, ఎక్స్ సర్పంచ్ చింతల భాస్కరరావు, ఎక్స్ సర్పంచ్ చుక్క రమణ, మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## క్రీడా పాఠశాల స్థలాన్ని పరిశీలిస్తున్న శాప్ చైర్మన్ రవి నాయుడు

- “అల్లూరి” జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి
- శాప్ చైర్మన్ రావి నాయుడు



**అరకులోయ, మే 9, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని ఏపీ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ ఎ.రవి నాయుడు తెలిపారు.ఏపీ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయన మొట్టమొదటిసారిగా అరకు లోయలో శుక్రవారం పర్యటించారు.అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రీడా పాఠశాల నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు. ఈ ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన క్రీడా పాఠశాల స్థల పరిశీలన జరిపారు.ఏపీ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఎ రవి నాయుడు మాట్లాడుతూ జిల్లాలో ప్రణాళికాబద్ధంగా క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.గిరిజన ప్రాంతంలోని యువతీ, యువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో మరుగున పడిపోయిన గిరిజన క్రీడాకారులను ప్రోత్సహించి వారు క్రీడల్లో రాణించేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు.అంతేకాకుండా క్రీడా సదుపాయాల కల్పనకు కూడా అవసరమైన చర్యలు చేపడతామని రవి నాయుడు తెలిపారు.ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్ను దొర, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు సివేరి. అబ్రహం, టిడిపి నాయకులు శెట్టి.బాబురావు,కె. అప్పారావు,మహమ్మద్ షేక్ అబ్దుల్ రెహమాన్,కామేశ్వరరావు, దయానిధి, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ టి ఓ, ఎ.జగన్మోహన్రావు, స్థానిక క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ పివిఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న సిఐటియు నేత ఉమామహేశ్వరరావు

## సమ్మెను అంగన్వాడీలు విజయవంతం చేయాలి



**అరకులోయ, మే 9, మేజర్‌న్యూస్:** ఈనెల 20వ తేదీ మంగళవారం చేపడుతున్న సమ్మెను అంగన్వాడీలు విజయవంతం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు కోరారు.అరకులోయలో అంగన్వాడీలకు నిర్వహించిన ఉద్యమా శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మూడు రోజులపాటు ఉద్యమ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు రోజు జిల్లా సిఐటియు నాయకుడు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సమస్యల సాధన కోసం తలపెట్టిన సమ్మెలో అంగన్వాడీలు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లో గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు సేవలందిస్తున్న అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు రేఖ,కె. భాగ్యలక్ష్మి,దురియా.నాగమ్మ, సిఐటియు నాయకుడు ఎస్.బి.పోతురాజు,మండల శాఖ అంగన్వాడి సంఘం నాయకులు లక్ష్మీ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకాన్ని సద్వినియోగం రైతులకు విజ్ఞప్తి

- వ్యవసాయ శాఖ అధికారిణి కె సుధారాణి



**గొలుగొండ, మే 9, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలంలో గలరైతులకు వ్యవసాయ పెట్టుబడి సహాయ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా అన్నదాత సుఖీభవ అనే పథకం ప్రారంభించబడుతుంది. ఈ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సంవత్సర కాలంలో 20వేల రూపాయలు పెట్టుబడి సహాయంగా ఇవ్వడం జరుగుతుంది.14 వేల రూపా యలు రాష్ట్ర ప్రభుత్వం మరియు 6000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం కలిపి మొత్తంగా విడతల్లో 20 వేల రూపాయలు రైతులు ఖాతాలోకి చేయడం జరుగుతుంది.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్స రంలో అన్నదాత సుఖీభవ పథకానికి మొదటిసారిగా నమోదు చేసుకునేం దుకు ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. వెబ్ ల్యాండ్ మరియు ఆర్వో ఎఫ్ ఆర్ ల్యాండ్ రైతులవి నమోదు ప్రక్రియ జరుతున్నది, కౌలు రైతులు, నాన్ వెబ్ ల్యాండ్, మ్యుటేషన్ కేసెస్ నమోదు ప్రక్రియ కోసం తదుపరి తెలియ పరుస్తాము కాబట్టి రైతులందరూ తమ యొక్క భూ సంబంధిత పత్రాలతో రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా వ్యవసా య అధికారిణి కె సుధారాణి తెలుపుతూ అన్నదాత సుఖీభవ కు పథకానికి కావలసిన పత్రాలు 1 రైతు ఆధార్ కార్డు జిరాక్స్ 2 వన్ బి జిరాక్స్ 3 ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకుని గొలుగొండలో రైతు భరోసా కేంద్రంలో2 0/05/2025 తేదీలోగానమోదు చేసుకోవాల్సిందిగా తెలియపరిచారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**అనకాపల్లి ప్రతినిధి, మే 9, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సిఫార్సు సీఎం రిలీఫ్ ఫండ్ ఖాతా నుండి మన అనకాపల్లి నియోజవర్గంలో లక్కరాజు గోవిందరావుకు 45000, నున్నం ప్రవీణ్ క్ు 202693, యలమంచిలి నాగలక్ష్మి 20000, సేనాపతి సంతోషి కుమారి 20000కు, గోకివాడ దినేష్ 39222 రూపాయల చెక్కులను రింగ్ రోడ్డులోగల జనసేన పార్టీ ఆఫీసులో జనసేన పార్టీ ఇంచార్జి భీమశెట్టి రామకృష్ణ (రాంకీ) చేతుల మీదగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎటువంటి ఆపద వచ్చిన మేమంతా వారికి వారి కుటుంబానికి అండగా ఉంటామని అనకాపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు కొణతాల రామకృష్ణ సారథ్యంలో అనకాపల్లి అభివృద్ధికి గాని ప్రజా సమస్యల మీద గాని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు, నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వ సంబంధిత సమస్యలున్నా పార్టీ ఆఫీసులో సంప్రదించాలని ప్రజలందరినీ కోరుతున్నానని అన్నారు. నియోజకవర్గకు టమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిస్నీ యొక్క మార్వెల్ అవెంజర్స్‌తో టాటా గ్లూకో ప్లస్ జెల్లీ ఎంఓయూ

**విశాఖపట్నం, మే 9, మేజర్‌న్యూస్:**ఆహార, పానీయాల పరిశ్రమలో ప్రముఖ సంస్థ అయిన టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (టిసిపిఎల్), ఎక్కువ మంది అభిమానించే తమ టాటా గ్లూకో ప్లస్ జెల్లీ పానీయానికి సూపర్ హీరో శక్తిని అందించటం కోసం డిస్నీ యొక్క మార్వెల్అవెంజర్స్‌తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ స్పెషల్ ఎడిషన్ ప్యాక్ అభిమానులకు ఇష్టమైన మార్వెల్ క్యారెక్టర్ల ను కలిగి ఉంది. ఈ భాగస్వామ్యం, ప్రతి ప్యాక్‌కి ఉత్తేజకరమైనమార్వెల్ట్విస్ట్‌ను తెస్తుంది, స్పైడర్ మ్యాన్, ఐరన్ మ్యాన్, కెప్టెన్ అమెరికా, థోర్ మరియు కెప్టెన్ మార్వెల్ వంటి అభిమానులకు ఇష్టమైన క్యారెక్టర్ ల ప్రీమియం సూపర్ హీరో బొమ్మలను ఈ ప్యాక్ కలిగి ఉంటుంది. మాగ్నెటిక్ కీచైన్‌లు మరియు బ్యాగ్ ట్యాగ్‌లు సేకరించదగిన అత్యుత్తమ సంపద గా నిలుస్తుంది. ఈ సంతోషాన్ని మరింత పెంచుతూ స్పైడర్ మ్యాన్, ఐరన్ మ్యాన్ మరియు కెప్టెన్ అమెరికాతో కూడిన మూడు ప్రత్యేకమైన సూపర్ హీరో- కప్పులు కూడా అందుబాటులో ఉంటాయి, ఇవి ప్రతి మార్వెల్ ప్రేమికుడి వద్ద తప్పనిసరిగా ఉండాల్సిన అంశాలు. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్రెసిడెంట్స్ హెడ్ బిజినెస్, పార్థా బిశ్వాస్ మాట్లాడుతూ, “డిస్నీ యొక్క మార్వెల్అవెంజర్స్‌తో భాగస్వామ్యంతో మా కొత్త జెల్లీ ను విడుదల చేయటం మాకు చాలా ఆనందంగా ఉంది..” అని అన్నారు. టాటా గ్లూకో ప్లస్ జెల్లీఉత్తేజకరమైన బబుల్‌గం ఫ్లేవర్ వస్తుంది.

## సమస్యల పరిష్కారానికై ప్రజా దర్బార్

- రంపచోడవరం శాసన సభ్యురాలు శిరీష విజయ భాస్కర్



**దేవిపట్నం, మే 9, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశమని రంప చోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష విజయభాస్కర్ అన్నారు. ఈ మేరకు ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్ల అన్నారు శుక్రవారం దేవిపట్నం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రజలు పెద్దఎత్తున వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు,గృహ నిర్మాణాలు, విద్యుత్ , మరి ముఖ్యంగా పోలవరం ఆర్ ఆర్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అధిక సంఖ్యలో అర్జీలు అందజేసారు. ఈ సమస్యలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ అన్నారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది విధి నిర్వహణతో అలసత్వం వస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని వారిపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటు లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మఠం విజయభాస్కర్ , దేవీ పట్నం మండల ప్రజలు, తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల అద్యక్షులు, గ్రామ, మండల, నియోజకవర్గ, పార్లమెంట్ , రాష్ట్రస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సి ఆర్ టి లను రెగ్యులర్ చేయండి

- మంత్రి సంధ్యారాణిని కోరిన టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్ ఛార్జ్
- మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**చింతపల్లి /పాడేరు, మే 9, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామ రాజు జిల్లాలో అనేక కారణాల వలన రెగ్యులర్ కానీ సి ఆర్ టి లను రెగ్యులర్ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారా ణిని తెలుగు దేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కోరారు. అమరావతిలో మంత్రివర్యులను ప్రత్యేకంగా కలిసిన ఆమె పాడేరు నియోజకవర్గంలో సుమారుగా 86 మందిని రెగ్యులర్ చేయాల్సిన అవసరం ఉందని ఆమె కోరారు. గతంలో సి ఆర్ టి ంలను రెగ్యులర్ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆ జాబితాలో 86 మంది వరకు అనేక కారణాలవల్ల రెగ్యులర్ కాలేదని ఆమె పేర్కొన్నారు. వారందరిని రెగ్యులర్ చేయాలని మంత్రి సంధ్యారాణి కి కమిషనర్ భార్గవి కి వినతి పత్రాలను అందజేశారు. దీనిపై మంత్రి సంధ్యారాణి,కమిషనర్ భార్గవి సానుకూలంగా స్పందించారని గిడ్డి ఈశ్వరి తెలియజేశారు.

## మలేరియా వ్యాధి నివారణ మన చేతిల్లోనే ఉంది

- వైద్యాధికారిణి సురేఖ



**రావికమతం, మే 9, మేజర్‌న్యూస్:** మలేరియా వ్యాధి నివారణ మన చేతుల్లోనే ఉందని కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సురేఖ తెలిపారు. మలేరియా మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం చీమలపాడు పంచాయతీ కుంజూ ర్తి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం పీడితులకు మలేరియా వ్యాధి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా వ్యాధి కి ప్రజలు గురవుతున్నారు. ఈ దృష్ట్యా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, డ్రైనేజీలలో మురుగునీరు నిలవ లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. దోమతెరల మధ్యనే నిద్రించాలని సూచించారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ జ్వరానికి గురైన పక్షంలో సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఆరోగ్య విస్తరణ అధికారి పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం ఎస్ ఎం ఎ ప్రోగ్రాంను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక..**

**- ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ వాసవి..**



**చింతపల్లి, మే 9, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పిఎంఎస్ఎంఏ) కార్యక్రమంను గర్భవతులు సద్వినియో గం చేసుకోవాలని స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిరా ప్రియాంక, ,ప్రసూతి వైద్య నిపుణురాలు (గైనకాలజిస్ట్) డాక్టర్ వాసవి అన్నారు. ఈ మేరకు ప్రతినెల తొమ్మిదో తారీఖున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లోను, ఏరియా ఆసుపత్రుల లోనూ, యు పి హెచ్ సి లోను పి ఎం ఎస్ ఎం ఏ కార్యక్రమం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే ఇందులో భాగంగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి లో శుక్రవారం పి ఎం ఎస్ ఎం ఎ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం గర్భవతుల ఆరోగ్యమే లక్ష్యంగా పలు పథకాలను అమలుపరుస్తోం వాటిలో పి ఎం ఎస్ ఎం ఏ ప్రోగ్రాం ఒకటన్నారు. ఇందులో భాగంగా స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి లో శుక్రవారం గర్భవతులకు సంబంధించిన పి ఎం ఎస్ ఎం ఎ కార్యక్రమం పై నిర్వహించారు.చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలంలో నిపలు గ్రామాలకు చెందిన గర్భవతులు శుక్రవారం ఉదయమే స్థానిక ఆసుపత్రికి చేరుకున్నారు.. గర్భవతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కూడాకుండా ఉండేందుకు ఆస్పత్రి అధికారులు అవసర మైన అన్ని చర్యలుతీసుకున్నా రు.పిఎంఎస్ఎంఏ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం ద్వారా గర్భవతు లకు అందించుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అన్నారు. గర్భిణీలు మూడో నెల నుంచి తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు. గర్భవతు లకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు చేయించు కోవాలని, అలాగే అవసరమైన మందులు కూడా వాడాలనివారు సూచించారు. గర్భవతులు ఆరోగ్యమే పి ఎం ఎస్ ఎం ఏ ముఖ్య ఉద్దేశమని,. ప్రతి నెల 9 ,10 వ తేదీల లో జరుగు తున్న ఈ ప్రోగ్రాం ను క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలు అందరూ సద్వినియో గం చేసుకుంటే, ప్రసవ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఈ సందర్భంగా వారు సూచించారు. వైద్యాధికారులు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టడం బాలికల భవిష్యత్తుకు వరం



**చింతపల్లి, మే 9, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టడంతో పాటు బాలికలకు బంగారు భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా, వాసవ్య మహిళా మండలి చేస్తున్న కృషి అభి నందనీయమని తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య అన్నారు. బాల్యవివాహాలను అరికట్టడంలో భాగంగా ఐసిడిఎస్ నిర్వహిస్తున్న కిశోర వికాసం వేసవి సెలవుల కార్య క్రమంలో భాగంగా చింతపల్లి మండలం తమ్మంగుల పంచాయతీ లో వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు సాగిన చిట్టిబాబు, సాగిన మంగ కుమారి తలారి రాధ, సీనియర్ అంగన్వాడీ కార్యకర్త పెంటమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోర వికాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన కార్యక్రమా న్ని ఉద్దేశించి మాట్లాడారు బాల్య వివాహాలను అరికట్టడం, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం, యువతి యువకులకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇప్పించడం, బాల్య వివాహాల వలన కలుగు అనర్ధాలపై అవగాహన కల్పించడం, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఐసిడిఎస్, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు అభినందనీ యులు అన్నారు. మన్యంలో అవగాహన లోపం వలన అనేక అనర్ధాలు చోటు చేసుకుంటున్నాయని, విద్యార్థి దశలో బాల బాలికలు బడి బయట ఉండడం వలన వారి భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం ఉందని, అదే విధంగా యువతి, యువకులు తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించ డం, బాల్య వివాహాల వలన భవిష్యత్తులో జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించడం తది తర కార్యక్ర మాలను నిర్వ హించ డం వలన ఈ ప్రాంతం లో యువతి, యువకులు సన్మార్గాన్ని ఎంచుకోవడం వలన వారి భవిష్యత్తు బాగుపడడమే గాక మంచి సమాజ స్థాపనకు అది దోహదపడుతుందన్నారు. అంగన్వాడి, ఆశ కార్యకర్తలతో పాటు కిశోర బాలికలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, టిబి పై అవగాహన కళాజాత




**డుంబ్రిగుడ, మే 9, మేజర్‌న్యూస్:** మండలంలోని అరకు సంత బయలులో శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారపు సంతలో ఎయిడ్స్, టీబి పై ప్రచార అవగాహన ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎయిడ్స్ వల్ల కలిగే అనర్ధాలపై, ఎయిడ్స్ సోకకుండా ఉండేందుకు తగు చర్యలపై, టీబి వల్ల కలిగే అనర్ధాలపై, టీబి పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాటిక ద్వారా గిరిజనులకు వారపు సంతలో అవగాహన కల్పించారు. మన్యా సీమ కళాబృందం అధ్యక్షులు అప్పలరాజు, సభ్యులు రామారావు, అచ్చిబాబు, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి, దోహద



**చింతపల్లి, మే 9, మేజర్‌న్యూస్:** యువతలో దాగివున్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడ తాయని బిజెపి నాయకుడు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుళ్ళ శ్రీనివాసరావు, అల్లూరి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు గొర్లె సోమేష్‌లు అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వా నికి ఎంతో దోహదపడతాయన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో యూనిటీ కప్ చింతపల్లి సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం జరుగుతుంది. శుక్రవారం హోరా హోరీగా జరిగిన చింతపల్లి 40 ప్రోస్, బంధ వీధి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో చింతపల్లి 40 ప్రోస్ జట్టు విజేతగా నిలిచింది. జట్టు విజయానికి పదవ ఓవర్ ఆఖరు బంతి కి ఒక్క రన్ చేస్తే విజయం వరిస్తుందన్న ఉత్కంఠ భరిత వాతావరణం లో 40 ప్రోస్ కెప్టెన్ చల్లంగి నరేష్ చాకచక్యంగా ఆడి రన్ చేయడంతో విజయం 40 ప్రోస్ క్రీడాకారులను వరించింది. జట్టు విజయంలో బౌలింగ్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడు తేజను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపిక చేశారు. తేజకు కదుళ్ల శ్రీనివాసరావు, గొర్లె సోమేశ్ ల చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు..

# మలేరియాను అరికట్టడమే ముందున్న లక్ష్యం

**- ఎంపిక గ్రామాల్లో స్ప్రేయింగ్ పనులు**

**- జిల్లా మలేరియా అధికారి తులసి**




**చింతపల్లి, మే 9, మేజర్‌న్యూస్:-** మలేరియాను అరికట్టడమే తమ ముందున్న లక్ష్యమని, అందుకు అనుగుణంగా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటూ స్ప్రేయింగ్ పనులపై దృష్టి సారించి నట్లు అల్లూరి జిల్లా మలేరియా అధికారిణి తులసి అన్నారు.. చింతపల్లి ఏజెన్సీ లో ఆమె శుక్రవారం పర్యటిం చారు.అనంతరం గూడెం కొత్తవీధి మండలం సీలేరు సబ్ యూనిట్ పరిధిలోని పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆమె సందర్శించారు. వైద్యాధికారు లతో మాట్లాడారు.పి హెచ్ సి పరిధిలో జరుగుతున్న స్ప్రేయింగ్ (పిచికారి) పనులను అసిస్టెంట్ మలేరియా అధికారులు సత్య నారాయణ, నీలకంఠం నాయుడు, సబ్ యూనిట్ అధికారులు కన్నబాబు, చిట్టిబాబు లతో కలిసి స్ప్రేయింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 1503 గ్రామాలను ఇంతకు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఎంపిక చేసిన గ్రామాల్లో దోమల మందు పిచికారి పనులు(ఏ సి ఎం 5%) చేయాలని నిర్ణయించ మన్నారు. గత ఏడాది రెండు కంటే అధికంగా మలేరియా కేసులు నమోదైన గిరిజన గ్రామాల్లో స్ప్రేయింగ్ కొరకు ఎంపిక చేయడం జరిగింద న్నారు ఎంపికైన గ్రాంమాలలో మొదటి విడతగా గత నెల ఏప్రిల్ 15వ తేది నుండి పనులు ప్రారంభం అయ్యా యని ఆమె తెలిపారు.ఈ నేపథ్యంలో జూన్ 15వ తేది వరకు దోమల మందు స్ప్రేయింగ్ పనులు మొదటి విడతగా పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు ఇప్పటివరకు జిల్లాలో 40 శాతం పనులు పూర్తికావడం జరిగిందన్నారు. ప్రస్తుతం చింతపల్లి ఏజెన్సీ లోనీ తాజంగి, గూడెం కొత్త వీధి మండలాల్లోనీ పెదవలస గ్రామాల్లో స్ప్రేయింగ్ పనులు జరుగుతున్నాయని ఆమె తెలిపారు.గురువారం చింత పల్లి మండలం తాజంగి గ్రామం లో జరుగుతున్న స్ప్రేయింగ్ పనులను పరిశీలించడం జరిగిందన్నారు.ప్రతి గృహం లోనూ శతశాతం (ఇంటి లోపల) స్ప్రేయింగ్ (దోమల మందు పిచికారి పనులు, ఏ సి ఎం 5 శాతం) చేయించుకోవా లన్నారుఏజెన్సీ ప్రాంతంలో జరుగు తున్న స్ప్రేయింగ్ పనులుకు ప్రజల నుంచి కూడా పూర్తి స్థాయిలో సహకారం అందించాలని ఆమె తెలిపారు. స్ప్రేయింగ్ పనులు జరిగిన గృహాల్లోన్ని గోడలను (దోమల మందు పిచికారి చేసిన గోడలను) 45 రోజులు వరకు గోడలను అలకరాదని, సున్నం వేయడం వంటి పనులు చేయరాదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్ప్రేయింగ్ పనులపై (దోమల మందు పిచికారి పనుల) తమ సిబ్బందికి ఇప్పటికే పలు సూచనలు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు స్ప్రేయింగ్ విషయంలో రాజీ పడబోమని ప్రతీ ఇంటిలోపల ఖచ్చితంగా గా స్ప్రేయింగ్ జరగాలని, అప్పుడే మనం మలేరియాను నియంత్రించ వచ్చునని అన్నారు ఇందుకు పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది, మలేరియా స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో, ప్రజలు కు అవగాహన కల్పించి శతశాతం పనులు పూర్తయ్యే లా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

**చింతపల్లి ఏజెన్సీలో మలేరియా అధికారి సుడిగాలి పర్యటన.:**జిల్లా మలేరియా అధికారి తులసి , చింతపల్లి ఏజెన్సీ లోనీ చింతపల్లి ,సీలేరు మలేరియా సబ్ యూనిట్ పరిధిలో ఉన్న గ్రామాలలో శుక్ర వారం సుడిగాలి పర్యటన చేశారు.జిల్లాలో మొదటి విడత ఏ సి ఎం 5%(స్ప్రేయింగ్ పనులు జరుగుతున్న విధా నము ను దగ్గరుండి పర్య వేక్షించారు.అలాగే సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం చింతప ల్లి ప్రాంతీయ ఆసుపత్రి ని సందర్శించి సూపరింటెండెంట్ డాక్టర్ పి ఇందిరా ప్రియాంక తో మాట్లాడారు మలేరియా కేసులు నమోదవుతున్న వివరాలను అడిగి తెలుసు కున్నారు.అలాగే పెదవలస పి హెచ్ సి వైద్యాధికారులతో మాట్లాడారు. అనంతరం ల్యాబ్ ను పరిశీలించారు. ప్రతి మలేరియా కేసును నమోదు చేయాలని ల్యాబ్ టెక్నీషియన్ల కు సూచించారు .పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన లో ఫ్రైడే, డ్రై డే కార్యక్రమంలో భాగం గా ఇంటింటికీ వెళ్లి దోమలు నిల్వ ఉండే ప్రదేశాలను ఆమె పరిశీలించారు .ప్రజలకు దోమల వల్ల కలిగే అనర్ధాలను వివరించారు.అలాగే మలేరియా వ్యాధి వ్యాప్తికి దోహదమయ్యే వివిధ రకాల కంటైనర్లను,తాగిపారేసిన కొబ్బరి బోండాలు ,పాత టైర్లు లో వర్షపు నీరు పడి దోమలు వృద్ధి చెందేందుకు అవకాశం ఉందని ఈ మేరకు వీటిలో నీరు నిల్వ లేకుండా చూసుకో వా లన్నారు అదే క్రమంలో గృహ పరిసరాలలోఎక్కడా నీరు నిల్వ లేకుండా చూసు కునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా ఆమె సూచించారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ మలేరియా అధికా రులు సి హెచ్ సత్యనారాయ ణ, జి నీలకంఠంనాయుడు, సబ్ యూనిట్ అధికారులు ఆర్.కన్నబాబు, బి.చిట్టి బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ శ్రీనివాసరావు , ఎం టి ఎస్ లు శ్రావణి ,యుగంధర్ తో పాటు వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

## సెకీ, యాక్సెస్ విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయండి

### ప్రభుత్వానికి సిపియం పార్టీ నేతలు డిమాండ్



**కొత్తూరు, మే 9, మేజర్‌న్యూస్:** సెకీ, యాక్సెస్ విద్యుత్ ఒప్పందాలను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు తోసహ పలువురు సిపియం నేతలు డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపియం నేతలు కొత్తూరు ట్రాన్స్ కొ అసిస్టెంట్ ఇంజనీర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా మీడియా సీపీయం నేతలు మాట్లాడుతూ యూనిట్ విద్యుత్ ను 4.60 రూపాయలకు కొనుగోలు చేయడానికి యాక్సెస్ సంస్థ తో రాష్ట్ర డిస్కమ్ లు దుర్చుకొన్న ఒప్పందం రద్దు చేయాలని సిపియం నేత సిర్ల డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వస్తే విద్యుత్ చార్జీలు పెంచాబోమని ప్రకటించి, అధికారం లోనికి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలను దగా చేయడం కాదా అని వారు ప్రశ్నించారు.గతంలో అదానీ సంస్థ తోసెకీ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్ 2.49 రూపాయ లకు ఒప్పందం చేసుకొంటే అప్పట్లో తెలుగుదేశం పార్టీ తో సహా ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేశాయని, అప్పుడు కుదుర్చుకొన్న ఒప్పందం కంటె కూటమి ప్రభుత్వం 2.10 అదనంగా చెల్లించే ఒప్పందాలు చేసుకోవడం విశేషమన్నారు. భవిష్యత్తులో సోలార్ విద్యుత్ పరికరాలు తగ్గే సూచనలు ఉన్నాయని, విద్యుత్ రేట్లు గణ నీయం గా తగ్గే సూచనలు ఉన్నాయని, భవిష్యత్ లో తగ్గిన రేట్లు వినియోగ దారులకు దక్కకుండా 4.60 రూపాయల రేటు కు తగ్గకుండా ఇరవై ఐదు ఏళ్ళు కు డిస్కంలతో ఒప్పందం కుదుర్చు కోవడం దారుణమని వార్ అన్నారు.అన్నివిధాల నష్టదాయక మైన విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు అమలు లోనికి తీసుకొని వస్తే ప్రతిపక్షం గా ఉన్న తెలుగుదేశం దాని మిత్ర పక్షాలు మీటర్లు పగుల గొట్టాలని ఆందోళన చేసిన కూతమినేతలు అధికారం లోనికి రాగానే స్మార్ట్ మీటర్లు బిగించడం దుర్మార్గమైన చర్యని వారు ఆరోపించారు.స్మార్ట్ మీటర్లు ,ట్రూ ఆఫ్ చార్జీలు, సర్ చార్జీలు రద్దు చేయాలని ,లేనియడల ప్రజల మద్దత్తు తో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో సిపియం నేతలు నిమ్మక అప్పన్న, పి కృష్ణ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి విశ్వ విద్యాలయానికి పద్మావతి విద్యార్థిని ఎంపిక



**నరసన్నపేట, మే 9, మేజర్‌న్యూస్:** స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలకు చెందిన పంచిరెడ్డి హేమలత పుట్టపర్తి లో గల శ్రీ సత్యసాయి విశ్వ విద్యాలయంలో మ్యాథ్స్ హానర్స్ డిగ్రీ కోర్సుకు ఎంపికైందని కళాశాల డైరక్టర్ సిహెచ్ దుర్గా ప్రసాద్ తెలిపారు. బోధన , వసతి , వైద్య సదుపాయాలు ఈ యూనివర్సిటీ లో పూర్తిగా ఉచితంగా అందించి విద్యార్థుల్లో ఆధ్యాత్మికత పెరిగేలా చూస్తారని అన్నారు. రాత , మౌఖిక పరీక్షల ద్వారా ఎంపికైన వీరిని కళాశాల చైర్మన్ పల్లి సూరిబాబు ,అధ్యాపకులు అభినందించారు.

## ఆకులతంపర ఇసుక ర్యాంప్ తనికీ చేసిన తహసీల్దార్



**కొత్తూరు, మే 9, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం ఆకులతంపర ఇసుక ర్యాంప్ ను శుక్రవారం తహసీల్దార్ కె బాలకృష్ణ తనికీ చేశారు. రీచ్ లో ఉన్న కాంట్రాక్టర్ పిలిచి వివరాలు అడిగారు. నిభందనలు అతిక్రమించి త్రవ్వకా లు జరిపితే చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఆయన వెంట వి ఆర్ ఓ గిరీష్ పట్నాయిక్ తదితరులు ఉన్నారు.

## బదిలీలు ప్రమోషన్లు తక్షణమే నిర్వహించాలి

### - యుటిఎఫ్



**శ్రీకాకుళం, మే 9, మేజర్‌న్యూస్:** బదిలీలు మరియు ఉపాధ్యాయుల ప్రమోషన్లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పున వ్యవస్థీకరణ ప్రక్రియతో పాటు ఏ విధమైన స్పష్టమైన జీవోలు లేకుండానే రోజుకో ఆలోచనతో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ అందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. వారం వారం గుర్తింపు ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహిస్తున్న సమావేశాల్లో సమస్యలు మీ దృష్టికి తెచ్చినప్పటికీ అవి పరిష్కారానికి నోచుకోవడం లేదు ఉపాధ్యాయులు లో వ్యక్తం అవుతున్న ఆందోళన నేపథ్యంలో ఈ క్రింది సమస్యలు తక్షణమే పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

జీవో 117 రద్దు చేసి దాని స్థానే కొత్త జీఓ విడుదల చేసి దాని ఆధారంగా మాత్రమే అన్ని ప్రాథమిక పాఠశాలలో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయ నియమించాలి. అన్ని మోడల్ స్కూల్లో ఐదు తరగతు లు బోధించడానికి ఐదుగురు టీచర్లు నియమించాలి. ఉర్దూ ఒరియా మైనర్ మీడియం బోధించే ఉపాధ్యాయులను తెలుగు మీడియం కలిపి లెక్కించి పోస్టులు కేటాయించడం సరికాదు ఆ పోస్టులు అదనంగా ఇవ్వాలి. అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలి. ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియం కొనసాగించాలి. ఉన్నత పాఠశాలలో తరగతిలో 45 మించినప్పుడు రెండో సెక్షన్ ఏర్పాటు చేయాలి దాని అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులు కేటాయించాలి. బదిలీల జీవో తక్షణమే విడుదల చేసి వేసవి సెలవులులో బదిలీలు పూర్తి చేయాలి. ఎస్జిటిలకు మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీ ప్రక్రియ చేపట్టాలి. 610 జీవో లో వచ్చిన ఉపాధ్యాయులకు సీనియారిటీ రక్షణ కల్పించాలి అనే తదితర సమస్యలు సాధన కొరకు యుటిఎఫ్ దశలవారి ఆందోళన పిలుపునిచ్చింది దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ కు జిల్లా విద్యాశాఖ ఎ. డి కు యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా పక్షాన ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ మూర్తి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం అయినది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి సురేష్, అన్నాజీ, స్వర్ణకుమారి, జి శ్రీరామచంద్రమూర్తి, ఎల్ కోదండరామయ్య, ఒంటి వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ తో సమస్యలు పరిష్కారం

### -అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా

### -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్



**ఆమదాలవలస, మే 9, మేజర్‌న్యూస్:** ప్రజా దర్బార్ తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతి వారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్, అన్నెపు భాస్కరరావు, గొండు రమణమూర్తి, నాగళ్ళ మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వూషు పోటీలో చిక్కోలు ఖ్యాతిని ఇనుమడింపజేయండి

### - జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కె శ్రీధర్



**శ్రీకాకుళం టౌన్ , మే 09, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ప్రాంగణంలో జిల్లా వూషు అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు పొగిరి కృష్ణంనాయుడు, రెడ్డి శివకుమార్ల ఆధ్వర్యంలో 11వ సబ్ జూనియర్,10వ జూనియర్,9వ సీనియర్ వూషు జిల్లా స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వూషు క్రీడా పోటీలకు సభాధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్.... జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు వ్యవహరించారు. గురువుల ప్రతిభ , శిష్యులు వలనే తెలుస్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రీడలకు మహర్దశ వచ్చిందని అన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి డాక్టర్ కె.శ్రీధర్ మాట్లాడుతూ ఇప్పుడు క్రీడలు నేర్చుకునే వాళ్ళకి మంచి అవకాశం ఉన్నాయని ప్రతి విద్యా రంగంలో స్పోర్ట్స్ కోటా పెట్టారని క్రీడలకు మూడు శాతం కోటా ఉంటుందని ఆయన అన్నారు. త్వరలో జరగనున్న డిఎస్సీ పరీక్షల్లో మూడు శాతం క్రీడారంగం కోటా కేటాయించడం వల్ల క్రీడలకు మహర్దశ రానున్నదని అన్నారు.జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెంటాడ సాంబమూర్తి మాట్లాడుతూ వూషు క్రీడా మంచి క్రమశిక్షణతో కొనేళ్లగా ఆర్ట్స్ కాలేజీలో శిక్షణ ఇస్తున్నారని, మన జిల్లాలో ఉన్న వూషు క్రీడాకారులు జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన వారు ఉన్నారని, క్రీడలు నేర్చుకున్న ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో ఉంటూ, గురువులను దైవంగా చూడాలని,ఈ నెల 12 నుంచి 14 గు వరకు కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయి ఊసు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆయన అన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ గేదెల మాట్లాడుతూ అందరూ డాక్టర్లు,పోలీసులు,ఇంజనీర్లు అవ్వాలని ఏమీ లేదని , మంచి క్రీడాకారులుగా ఉంటూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చునని అన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో పథకాలు సాధించినట్లయితే స్పోర్ట్స్ కోటలో ఉద్యోగులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఊసు ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బంగారు పతకాలు సాధించిన వారే రాష్ట్రస్థాయిలో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు, రెడ్డి సాయి కుమార్, స్టార్ వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు గేదెల లక్ష్మీ .. సీనియర్ క్రీడాకారులు మురళి మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మృతి పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, మే 09, మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్ పాక్ కాల్పుల్లో రాష్ట్రంలోని సత్య సాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళి నాయక్ మృతి తీవ్రంగా కలిసి వేసిందన్నారు. ఆయన చేసిన ధైర్య సాహసాలు రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని విడచివెళ్లిన ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మస్కట్‌లో చిక్కుకున్న కార్మికులను స్వదేశం చేర్చిన రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, మే 9, మేజర్‌న్యూస్:** ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం ప్రాంతానికి చెందిన కార్మికులు ఓ ప్రైవేట్ కంపెనీ చేత మోసపోయి నెలల తరబడి తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనిలేకుండా, జీతాల్లేకుండా, ఆకలితో అల్లాడుతున్న వారి కుటుంబ సభ్యుల నుంచి సమాచారం అందుకున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెంటనే స్పందించారు. వీడియో కాల్ ద్వారా కార్మికులతో మాట్లాడి ధైర్యం చెప్పిన ఆయన, విదేశాంగ శాఖ, మస్కట్ లోని భారత దౌత్య కార్యాలయంతో, తెలుగుదేశం పార్టీ ఎన్నారై విభాగంతో సమన్వయం చేసి, కార్మికులకు తక్షణ వసతి, ఆహారం అందేలా చూశారు. అంతేకాక వారి తిరుగు ప్రయాణంలో ముంబై విమానాశ్రయ అధికారులతో సమన్వయం చేసుకొని ఆహారం అందించి ముంబై నుంచి శ్రీకాకుళం వరకు ప్రయాణ ఖర్చులు స్వయంగా భరించి, తొమ్మిది మందిని సురక్షితంగా స్వస్థలాలకు చేర్చించారు. ఇప్పటికే కార్మికులు తమ ఊర్లకు చేరుకుని, కుటుంబ సభ్యులను కలిసిన సందర్భంగా కేంద్ర మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విదేశంలో పని లేక, ఆకలితో తీవ్రంగా ఇబ్బంది పడ్డ తమకు ఇంత వేగంగా సహాయం చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. "రాజకీయాలకూ అతీతంగా ప్రజల సమస్యలే తనకు ముఖ్యమని, ఎక్కడైనా ఎవరికైనా సహాయం అవసరమైతే వెంటనే తెలియజేయండి" అని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

## హంతకుడు అరెస్టు




**కోటబొమ్మాళి, మే 9, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళిలోని వర్షిణి బ్యూటీ పార్లల్, లేడీస్ కార్నర్ నిర్వాహకురాలు నర్సిపురం లక్ష్మిని తన భర్త తిరుపతిరావు బుధవారం 3.30గంటల సమయంలో అతికిరాతకంగా పీకకోసి హత్యచేసిన సంఘటనలో శుక్రవారం నేరస్థుడు తిరుపతిరావు పోలీసులకు లొంగిపోగా విలేకర్ల సమక్షంలో నిధితుడును ప్రవేశపెట్టి సిఐ కె. శ్రీనివాసరావు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యచేసిన తిరుపతిరావు భార్య గత రెండున్నర సంవత్సరాలుగా వేరేవేరేగా ఉంటున్నప్పటికీ తన భార్య అక్రమసంబందాలు ఉన్నట్లు పలుమార్లు అమె షాపువద్దకు వస్తూ భార్య చరవాణి ఇవ్వాలని అడుగుతూ ఇబ్బందులుకు గురిచేసేవాడని, తనకు దూరం పెట్టిందని కోపంతో గత కొన్ని రోజులుగా అనుమానం మరింత ఎక్కువ కావటంతో గత నెల14వ తేదీనా భార్యపై దాడి చేసిన విషయమై తనపై పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు కూడా ఉందన్నారు. 2006లో వీరు ఇద్దరకు వివాహం కాగా స్వంత గ్రామం సంతబొమ్మాళి మండలం బడేనర్సాపురం గ్రామంలో రెండేళ్ళు కాపురం చేసిన తరువాత కోటబొమ్మాళి అద్దె ఇంట్లో నివాసముండేవారని, తిరుపతిరావు చెడు ఆలవాట్లు, మద్యంకు బానిస కావడంతో ఆదాయం లేక ఇల్లు నడుపుటకు కష్టం అయిన నేపథ్యంలో లక్ష్మి బ్యూటీపార్లల్ షాపు నిర్వహిస్తు వస్తుందన్నారు. వీరికి ఇరువురు పిల్లలు కూడా ఉన్నారు. నిందితుడుకు కోర్టులో హజరు పర్చటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ, సిబ్బంది ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు



**కోటబొమ్మాళి, మే 9, మేజర్‌న్యూస్:** రసాయన రహిత వ్యవసాయం చేస్తే ప్రకృతిని కాపాడటంతో పాటు భూసారాన్ని పెంచి భావితరాలకు విషరహిత ప్రకృతిని, పంటభూములను అందిద్దామని వెలుగు ఏపీఎం శ్రీనివాసులు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోగల దుప్పిలపాడు గ్రామంలో గ్రామస్థాయి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు కూన శ్రీనివాసరావు, గొల్లపల్లి సత్యవతిలను ఘనంగా సన్మానించారు.ం వెలుగు సిబ్బంది సింహాచలం, రమణమూర్తి, నిర్మల, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విమానయాన సేవల విస్తరణ, కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ వైపుగా మరో అడుగు

**న్యూఢిల్లీ/శ్రీకాకుళం, మే 09, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విమానయానాన్ని మరింత ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కనెక్టివిటీ, సౌలభ్యాన్ని పెంపొందించేందుకు కొత్తగా మూడు విమాన సేవలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**విశాఖపట్నం - అబుదాబి అంతర్జాతీయ సర్వీస్:**జూన్ 13 నుండి ఇండిగో సంస్థ ద్వారా విశాఖపట్నం - అబుదాబి అంతర్జాతీయ విమాన సేవ ప్రారంభం కానుంది అని, వారంలో నాలుగు రోజుల పాటు నడిచే ఈ సర్వీస్, UAEతో పాటు ఇతర దేశాలలోని ప్రవాసాంధ్రులను 'సిటీ ఆఫ్ డెస్టినీ' అయిన విశాఖపట్నంతో నేరుగా కలపనుంది అని తెలిపారు.

**విశాఖపట్నం - భువనేశ్వర్ విమాన సర్వీసు:** జూన్ 12 నుండి విశాఖపట్నం - ఒడిశా రాజధాని భువనేశ్వర్ మధ్య ప్రారంభం కానుంది అని, ఇది రెండు తూర్పు తీర నగరాల మధ్య వాణిజ్య, పర్యాటక మరియు సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయనుంది అని తెలియజేశారు. జూన్ 2 నుండి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థ విజయవాడ - బెంగళూరు అదనపు విమాన సేవను ప్రారంభించనుంది అని, ఇది ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరాన్ని దక్షిణ భారతదేశ ఐటీ రాజధాని అయిన బెంగళూరుతో నేరుగా కలుపుతుంది అని తెలిపారు. ఈ సేవలు రాష్ట్ర అభివృద్ధికి మరియు మెరుగైన కనెక్టివిటీకి మార్గదర్శకంగా నిలుస్తాయని శ్రీ రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ చర్యలు కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ అనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలను నిజం చేస్తాయని ఆయన అన్నారు. విమానయానంలో ఈ కొత్త అడుగులు రాష్ట్రాన్ని దేశంలోని ప్రధాన నగరాలతో పాటు ప్రపంచంతో మరింత దగ్గర చేస్తాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## అనారోగ్యానికి గురైన విద్యార్థికి ఆర్థిక సాయం



**రావికమతం, మే 9, మేజర్‌న్యూస్:**అనారోగ్యానికి గురైన విద్యార్థికి కొత్తకోట జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. కన్నంపేట గ్రామానికి చెందిన సింహాద్రి మణికంఠ ఈ హైస్కూల్లో చదువుతూ ఇటీవల 10వ తరగతి పరీక్షలలో పాల్గొని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణయ్యారు. ఈ ఆనందం ఎంతకాలం నిలవకుండానే విద్యార్థికి ఓ ప్రతిత్తులుకు సంబంధించిన వ్యాధి కి గురయ్యాడు.. విద్యార్థి తల్లిదండ్రులు నిరుపేదల కావడంతో వైద్య సహాయం కోసం గ్రామస్తులు మిత్రులు తోచని సాయం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇల పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం 23వేలు రూపాయలు ను నగదును చందాలు వేసుకొని విద్యార్థి తల్లిదండ్రులకు శు క్రవారం అందజేశారు.

## అక్రమ కట్టడాలను గుర్తించండి

### - మున్సిపల్ కమిషనర్ రామారావు



**పలాస, మే 9, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో గల అక్రమ భవన నిర్మాణాలను గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు సిబ్బందికి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫార్మ్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రామారావు నిర్వహించారు. అన్ని సచివాలయంల ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘంలో గల అక్రమ కట్టడాలను గుర్తించి వాటిపై స్థానిక కోర్టులో కేసులు నమోదు చేసి పురపాలక సంఘ ఆదాయమును మెరుగుపరచవలసిందిగా కోరారు. ఇంకనూ ఈ పురపాలక సంఘంలో ఇంటి నిర్మాణం చేస్తున్న గృహ యజమానులను గుర్తించి ప్రతి వారితో కూడా బిల్డింగ్ అప్లికేషన్లు పెట్టించి వారికి బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ పై అవగాహన కల్పించ వలసింది గా సూచించారు. ఇంకనూ ఈ పురపాలక సంఘంలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకొనుటకు గాను ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది కూడా సహకరించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ పరిధిలోని అన్ని సచివాలయంల ప్లానింగ్ కార్యదర్శిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం



**కోటబొమ్మాళి, మే 9, మేజర్‌న్యూస్:** పారా లీగల్ వాలంటీర్ల నియామకానికై దరఖాస్తులు ఆహ్వానించటం జరిగిందని మండల న్యాయ సేవాధికార సంఘం అధ్యక్షులు (కోర్టు సముదాయం), ఎం.రోషిని తెలిపారు. శుక్రవారం అమె కోర్టు సిబ్బందిలో ఒక ప్రకటన విడుదల చేశారు. పారా లీగల్ వాలంటీర్లుగా పని చేయాలనకున్నావారు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు మరియు వయోవృద్దులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్యులు/ఫిజీషియన్స్, విద్యార్థులు మరియు న్యాయసంబంధిత విద్యార్ధులు (న్యాయవాదులుగా నమోద్కెనంతవరకు). రాజకీయేతర సభ్యులు, సేవాదృక్పదమ్ కలిగిన ప్రభుత్వేతర సంఘ సభ్యులు, మైత్రి సంఘ సభ్యులు, ఇతర స్వయం సహాయక సంఘ సభ్యులు, అంగవైకల్యం కలిగిన సభ్యులు, ట్రాన్సజెండర్స్ సభ్యులు అర్హులని, దరఖాస్తు చేయదలచిన వారు పదవ తరగతి అర్హత కలిగి ఉండాలని, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నౌపాడ, జలుమూరు రెవిన్యూ మండలాల పరిదిలో నివాసితుల్కె ఉండాలన్నారు. ఆశక్తి గల అభ్యర్ధులు రెండు పాస్ పోర్టు సైజు కలర్ ఫోటోలు, ఆధార్ కార్డు మరియు విద్యా సంబంధిత పత్రములుతో స్థానిక జూనియర్ సివిల్ కోర్డులో గల మండల న్యాయసేవాధికార సంఘం సిబ్బందికి ఈనెల 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సంప్రదించాలన్నారు. "పారా లీగల్ వాలంటీర్లు"గా నియమితుల్కెనవారికి ఎటువంటి జీతభత్యములు గాని, పారితోష కములు గాని, వేతనములు గాని చెల్లించబడవని అమె తెలిపారు.

## గంజాయి రవాణా మార్గాలను డ్రోన్ కెమెరాతో చిత్రీకరణ



**రావికమతం, మే 9, మేజర్‌న్యూస్:**గంజాయి అక్రమ రవాణా మార్గాలను డ్రోన్ కెమెరాతో శు క్రవారం ఎస్సై ఎం.రఘువర్మ చిత్రీకరించారు. ఏజెన్సీ నుంచి కాలిబాట ద్వారా రావికాంతం చేరుకొని ఇక్కడి నుంచి సమీప రైల్వే స్టేషన్ కు తరలిస్తున్నారు సమాచారం మేరకు కొట్లాబిల్లి, కవ్వగుంట, చిన పాచిల గ్రామాలలో డ్రోన్ కెమెరా సహాయంతో కాలిబాటలను చిత్రీకరించారు అనకాపల్లి ఎస్పీ ఆదేశాల మేరకు ఈ మార్గాలను అన్వేషిస్తున్నామని ఎస్సై రఘువర్మ తెలిపారు. ఈ చిత్రాల వలన బహిరంగ మద్యపానం స్థావరాలు కూడా తెలుసుకోవచ్చునన్నారు. ఈ కెమెరాతో గుర్తించిన చిత్రాల ఆధారంగా బహిరంగ మద్యం సేవిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసమని కూడా ఆయన చెప్పారు.

## భారతదేశ విజయాన్ని కాంక్షిస్తూ గాయత్రి హెూమం



**విశాఖపట్నం,మే9, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్-2.0 విజయ వంతంగా నిర్వహించిన భారత ఆర్మీ సైనికులకు మనోధైర్యాన్ని కలిగించాలని ప్రార్థిస్తూ, గాయత్రి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో వన్ టౌన్ స్వామి వివేకానంద సంస్థ నిర్వహించింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ పెహల్గాం ఉగ్రవాద పాసవిక దాడికి చెంపపెట్టుగా పాకిస్తాన్ పౌరులపై మిలటరీ వ్యవస్థ పై దాడి చేయకుండా కేవలం పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలు భారతదేశం నేలమట్టం చేసిందన్నారు. అయితే తాను పెంచి పోషిస్తున్న ఉగ్రవాద స్థావరాలను భారత్ నేలమట్టం చేయడంతో ఓర్వలేని పాకిస్తాన్ భారతదేశం లో కీలక నగరాలపై చేసిన దాడులను భారత సైన్యం తిప్పికొట్టిందని కొనియాడారు. అయితే ఈ పోరులో తెలుగు తేజం వీర జవాన్ మురళినాయక్ వీరమరణం కలిసివేసిందన్నారు.దేశం కోసం భారతమాత ముద్దుబిడ్డలు ఈ పోరాటంలో వీరమరణం పొందిన వీర జవాన్లకు నివాళులు ఈ సందర్భంగా అర్పిస్తున్నట్టు చెప్పారు. మనోధైర్యంతో విజయవంతముగా దూసుకుపోతున్న మన భారతదేశ సైన్యానికి పాదాభివందనాలు తెలుపుతూ, మన సైనికులకు మరింత మనోధైర్యాన్ని కలిగించాలని, కులమతాలకు అతీతంగా ఈ గాయత్రి హెూమ నిర్వహించామని తెలియజేశారు. “జయహెూ” భరత్.. జై జవాన్ అంటూ సంస్థ లోని ఉచిత ట్యూషన్ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సిహెచ్ పైడ్రాజు వి నల్లరాజు మరియు ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.


## కారెన్స్ క్లావిస్ కి బుకింగ్ లు ప్రారంభం

**విశాఖపట్నం, మే 9, మేజర్‌న్యూస్:** కారెన్స్ పోర్ట్‌ఫోలియోకు తాజా జోడింపుగా కారెన్స్ క్లావిస్‌ను ఆవిష్కరించినట్లు ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఇండియా ప్రకటించింది.




దీనికి గాను శుక్రవారం అర్ధరాత్రి నుంచి బుకింగ్లు ప్రారంభం అవుతున్నట్టు కియా ఇండియా స్టేట్ విభాగ డైరెక్టర్ గ్వాంగు లీ చెప్పారు. పెద్ద, బోల్డ్, విశాలమైన 3 రో వాహనంగా ఇది రూపుదిద్దుకుందన్నారు. కారెన్స్ క్లావిస్ నేటి పెద్ద, ఆధునిక కుటుంబాల కోసం రూపొందించబడిందని, ఎం పీవీ లు, ఎస్ యూవీ ల మధ్య అంతరాన్ని తగ్గిస్తుందన్నారు. ఇది అధునాతన సాంకేతికత, భద్రత, భవిష్యత్తుకు అను గుణంగా సాగే సౌందర్యంతో సౌకర్యం, స్పేస్, బోల్డ్ డిజైన్‌ను మిళితం చేస్తుందని,క్లావిస్ అనే పేరు లాటిన్ పదబంధం క్లావిస్ ఆరుయా నుండి వచ్చిందని, కారెన్స్ క్లావిస్‌తో, కియా కొత్త తరం కుటుంబాల ఆకాంక్షలను ప్రతిబింబించే వాహనాన్ని అందిస్తోందన్నారు. లోతైన పరిశీలనలు, ఆలోచనాత్మక డిజైన్, అత్యుత్తమ ప్రపంచ సాంకేతికతను మిళితం చేస్తోందని, అరంగేట్రం నుండి కూడా కియా కారెన్స్ భారతదేశంలో ఫ్యామిలీ కార్ల విభాగాన్ని పునర్నిర్వచించిందన్నారు. కేవలం మూడేళ్లలోనే 2 లక్షలకు పైగా కుటుంబాల నమ్మకాన్ని సంపాదించిందని, భారతీయ కుటుంబాల పట్ల కియా లోతైన అవగాహనలో నుంచి వచ్చిందే కారెన్స్. స్పేస్, సౌకర్యం, భావోద్వేగ ఆకర్షణతో అందరి మనస్సులను తాకింది. కారెన్స్ క్లావిస్ అనేది కియా యొక్క ఫ్యామిలీ ఫస్ట్ కథలో సహజమైన తదుపరి అధ్యాయం అన్నారు.ఇది అభివృద్ధి చెందుతున్న జీవనశైలి, ఆకాంక్షలకు ప్రతిస్పందనగా సృష్టించబడిందని చెప్పారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన గంటా



**భీమిలి ,మే 9, మేజర్‌న్యూస్:** భీమిలి రూరల్ మండలం మజ్జివలసలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. 16 పంచాయతీల పరిధిలోని గ్రామ సచివాలయాల్లో బీసీ కార్పొరేషన్ ద్వారా ఆన్ లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇస్తుందన్నారు. శిక్షణ అనంతరం ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కూడా చేస్తామన్నారు. గ్రామాల్లోని మహిళందరూ పేర్లు నమోదు చేసుకొని ఉచిత కుట్టు మిషన్ ద్వారా ఉపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో భీమిలి జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, మాజీ జడ్పీటీసీ సరగడ అప్పారావు,పంచాయతీ విస్తరణ అధికారి రమేష్ నాయుడు, నీలాపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా అనంత పద్మనాభ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట

### దశాబ్దాల కల పద్మనాభ స్వామి ఆలయ ఘాట్ రోడ్డు ప్రారంభం



**పద్మనాభం ,మే 9, మేజర్‌న్యూస్:**విశాఖపట్నం జిల్లా , పద్మనాభం మండల కేంద్రం లో కొలువై ఉన్న అనంత పద్మనాభ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట శుక్రవారం ఆలయం ఈవో నానాజీ బాబు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు .భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు .గోవింద నామ స్మరణాలతో వైదికులు స్వామివారి ఆలయం పై శిఖరాన్ని ప్రతిష్టించారు .60 లక్షల నిధులతో విమాన గోపురం ,అర్ధ మండపం , ముఖ మండపం అత్యంత వైభవంగా నిర్మించారు .అలాగే అనంతుని ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన యాగంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని ,అనంతరం స్వామివారినీ దర్శించుకొని ఆశీస్సులు పొందారు . ఇదిలా ఉండగా ఈ కార్యక్రమానికి ముందుగా ఐదు కోట్ల అభివృద్ధి నిధులతో నిర్మించిన పద్మనాభ స్వామి ఘాట్ రోడ్డును గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా అనంత పద్మనాభ స్వామి భక్తులు కలలు కంటున్న ఘాట్ రోడ్ కష్టాలు ఈరోజు నుంచి తీరిపోయాయని పేర్కొన్నారు . పెద్ద ఎత్తున నాయకులు ,భక్తులు పాల్గొని అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులు పొందారు .ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షులు కంటుబోతు రాంబాబు , మాజీ ఎంపీపీ కాళ్ల పద్మ , పద్మనాభం మండలం తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ , మాజీ అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్ , మాజీ జడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు , భీమిలి నియోజకవర్గం పశు గణాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ గాడు వెంకటప్పడు , నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కాకర్లపూడి శ్రీకాంత్ రాజు ,తర్లువాడ ,పెంట ,పద్మనాభం పంచాయితీ సర్పంచ్ లు బి ఆర్ బి నాయుడు ,బోధల పావని ,తాలాడ పాప ,టిడిపి , జనసేన ,బిజెపి , వైఎస్ఆర్ పార్టీ నాయకులు ,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు .

## ఆలయ శిఖర ప్రతిష్టలో పాల్గొన్న సాఫ్ట్వేర్ సంస్థ సీఈవో అనూష

### స్వామివారికి పట్టు వస్త్రాలు బహుకరణ



**పద్మనాభం ,మే 9, మేజర్‌న్యూస్:** అంగరంగ వైభవంగా జరిగిన అనంత పద్మనాభ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో వసుదైక విజనరీ సొల్యూషన్స్ సాఫ్ట్ వేర్ సంస్థ సీఈవో యలవర్తి అనూష కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కుంతీ మాదవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొనగా ఆలయ అర్చకులు పవన్ వేదాశ్వీర్వచనం చేశారు.అనంతరం సాఫ్ట్వేర్ సీఈవో అనూషను మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కాళ్ళ నగేష్ కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మొకర సన్నిబాబు, తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం జిల్లా వేదుల నగేష్ సంయుక్తంగా దుశ్శాలువ తో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా వసుదైక విజనరీ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో అనూష మాట్లాడుతూ తన వంతుగా స్వామి వారి ప్రచారానికి సంబంధించిన బాధ్యతలు చేపట్టనున్నట్లు ప్రకటించారు . స్వామి వారి ప్రచారానికి సంబంధించిన ప్రత్యేక మొబైల్ యాప్ ను రూపొందించి ప్రపంచ వ్యాప్తంగా స్వామి వారి విశిష్టత తెలిసేలా ప్రతి రోజూ ఆలయంలో జరిగే కార్యక్రమాలను అందులో పొందుపరుస్తామని ఆమె తెలిపారు.

## మౌలిక సదుపాయాలపై నగర మేయర్ ప్రత్యేక దృష్టి

### - పర్యటించిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**ఆరిలోవ, మే 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10 వార్డు ప్రాంత ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన 10 వ వార్డులో ఇందిరా గాంధీ నగర్, రాజీవ్ నగర్ , బి .ఎన్.ఆర్ నగర్ ప్రాంతాలను జీవీఎంసీ అధికారులు,10 వార్డు టిడిపి నాయకులు మద్దిల రాజశేఖర్ తో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో ముందుగా ఆదర్శ నగర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఐలాండ్ ప్రదేశం ఎక్కువగా ఉన్నందున వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగి ప్రమాదాలకు గురవుతున్నందున పోలీస్ డిపార్ట్మెంట్ సమన్వయంతో ట్రాఫిక్ ఐరన్ తగ్గించి మార్గం సులభతరం చేయాలని మేయర్ జోనల్ కమిషనర్ కె .కనకమాలక్ష్మి ను ఆదేశించారు. ఆ సమీపాన పెట్రోల్ బంకు సర్వీస్ రోడ్డు పరిసరాల్లో , ఇందిరాగాంధీ నగర్ ప్రవేశ ద్వారం వద్ద మరమ్మతులు చేపట్టి కాలువలను నిర్మించాలన్నారు. అదే పరిసరాల్లో సర్వీస్ రోడ్లో ఎప్పటినుండో పాత వాహనాలను నిలుపుకున్న వాటిని వెంటనే తొలగించాలని మేయర్ ఆదేశించారు. ఇంద్ర గాంధీ నగర్ లో విద్యుత్ స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నందున వాటిని పరిశీలించి మార్పు చేసేందుకు చర్యలు చేపట్టాలని, పలు చోట్ల నివాసిత ప్రాంతాల నుండి వచ్చిన కాలువ నీరు కు అడ్డంకులు ఉన్నందున వాటిని సరి చేయాలని, రాజీవ్ నగర్ లో రోడ్లు మరమ్మతు గురైనందున సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదన చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు, ఆ ప్రాంతంలో పారిశుధ్య కార్మికుల విధులను సరిచేసి నిత్యం పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మేయర్ ఆదేశించారు. అనంతరం బిఎన్ఆర్ నగర్ లో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ చేసే వాహనాన్ని తనిఖీ చేసి అందులో తూకాలను స్వయంగా మేయరు పరిశీలించారు. ఆ ప్రాంతంలో వ్యక్తిగత కొళాయిల పైప్లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నందున మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేసి నీటికి ఇబ్బంది లేకుండా ప్రతిపాదన చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు కె .వి. ఎన్ .రవికి మేయర్ ఆదేశించారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి వార్డును అభివృద్ధిపరిచేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు మేయర్ ఆదేశించారు.ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్. ఈ ఎన్ వి నరేష్ కుమార్ ,పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు ,సహాయ వైద్యాధికారి డాక్టర్ ఎన్.కిషోర్ , ఇ ఇ సుధాకర్, డిసిపి హరిదాసు, ఏసీపి తిరుపతిరావు, టిడిపి వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట లో పాల్గొన్న చిన్న శ్రీను , కె కె రాజు



**పద్మనాభం , మే 9, మేజర్‌న్యూస్:** పద్మనాభం లో కొలువైన శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ శిఖర పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మజ్జి శ్రీనివాస్ రావు (చిన్న శ్రీను ) , విశాఖపట్నం జిల్లా వైసిపి అధ్యక్షులు కే కే రాజు పాల్గొన్నారు. వేదపండితుల ఆశీర్వచనంతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం చిన్న శ్రీను మీడియాతో మాట్లాడుతూ మా నాయకుడు జగన్ మోహన రెడ్డి ప్రభుత్వంలో అనంత పద్మనాభ స్వామి ఘాట్ రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఇంతటి విశిష్టమైన స్వామి వారిని దర్శించుకునే భాగ్యం తమకు కలిగిందని, ఈ ప్రాంతం పర్యాటకం గా ఎంతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భీమిలి మాజీ సమన్వయకర్త అవంతి మహేష్, విశాఖ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు ,పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు , పద్మనాభం మండల వైసిపి అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, మండలం , గ్రామ ప్రజాప్రతినిధులు , పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఈ 15న యలమంచిలి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



**అచ్యుతాపురం,మే 9, మేజర్ న్యూస్:** అచ్యుతాపురం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా గోడ పత్రికను అచ్యుతాపురంలో గల కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన జిల్లా అధికారుల సమీక్ష కార్యాలయంలో గౌరవ యలమంచిలి నియోజకవర్గం శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వారు మాట్లాడుత ఈ నెల 15న యలమంచిలి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. యలమంచిలి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగా కల్పనే ధ్యేయంగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ జాబ్ మేళా లో 15 బహుళ జాతీయ కంపెనీ లు పాల్గొంటున్నాయని కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాల న్నారు.ఈ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎన్. గోవిందా రావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ కోచింగ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ సునీత



**ఆరిలోవ, మే 9, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ దగ్గర గల నూకలమ్మ అమ్మవారి గుడి పక్కన టైక్వాండ్ సమ్మర్ కోచింగ్ తరగతులను వార్డు కార్పొరేటర్ కెల్లసునీత సత్యనారాయణ చేతుల మీదగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ప్రావిణ్యయం పొందెందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిబిరాల్లో క్రీడలతో పాటు పిల్లలు నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేలా శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ వేసవి శిక్షణ శిబిరాలు మే 5వ తేదీ నుండి మే 31 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ అలీ, సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ట్రావెల్స్ రాజు, అప్పారావు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జనసేన నాయకులు మజ్జి శ్రీను కుమార్తె వివాహ వేడుక



**ఆనందపురం, మే 9, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా రూరల్ జనసేన కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు తృతీయ కుమార్తె గౌతమి– ప్రవీణ్ వివాహ వేడుక ఆనందపురం మండలం పెద్దిపాలెం కింగ్స్ కళ్యాణ మండపంలో వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గం కూటమి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, జనసేన పార్టీ భీమిలి ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గంటా రవితేజ, పలువురు రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు వివాహ మహోత్సవానికి విచ్చేసి గౌతమి– ప్రవీణ్ దంపతులను ఆశీర్వదించారు.

## 8 వారాలు గడుస్తున్నా శారదాపీఠంపై చర్యలు ఏవి ?

- పెందుర్తి తహసీల్దార్‌ను ప్రశ్నించిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్
- అంతకు ముందు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యే పంచకర్ల, మేయర్ పీలా శ్రీనివాస్‌కు పరిస్థితి వివరించిన బి.వి.రామ్
- విశాఖలో టిడిపి నాయకులు వైసీపీకి, శారదా పీఠానికి కొమ్ముకాస్తున్నారు
- భీమిలిలో శారదా పీఠం భూముల ఫైల్‌ను గతంలో అడ్డుకున్నారని పల్లా పై తెలుగు శక్తి ఆరోపణ
- ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారిస్తే 'అదృశ్య శక్తి ' ఎవరో తెలుస్తుందని వ్యాఖ్య
- వాస్తవాలను వెలికి తీసేందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని వినతి




**పెందుర్తి, మే 9, మేజర్‌న్యూస్:** ఆక్రమిత భూమిలో నిర్మాణాలు చేపట్టిన శారదాపీఠంపై 8 వారాలు గడిచినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్.. పెందుర్తి తహసిల్దార్ ఎం.ఆనంద్ కుమార్ ను ప్రశ్నించారు. అంతకు ముందు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యే పంచకర్ల,మేయర్ పీలా శ్రీనివాస్ కు పరిస్థితిని బివి రామ్ వివరించారు. పెందుర్తి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. పెందుర్తి లోని ఆక్రమిత భూములలో శారదా పీఠం అక్రమ నిర్మాణాలకు సంబంధించి తను పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. ఈ క్రమంలోనే మార్చి 23వ తేదీన తహసిల్దార్ ఆనంద్ కుమార్ ను కలిసినప్పుడు.. శారదా పీఠం ప్రతినిధులు నాలుగు వారాల గడువు కోరారని, అందుకే పీఠంలోని అక్రమ నిర్మాణాలను కూల్చలేదని తహసిల్దార్ సమాధానం చెప్పారన్నారు. అయితే ఇప్పటికి ఎనిమిది వారాలు పైగా గడుస్తున్నా ఎందుకు శారదా పీఠం అక్రమ కట్టడాలు కూల్చలేదని ప్రశ్నించామన్నారు. అయితే ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తహసీల్దార్ తెలియజేశారన్నారు. అయితే ఇదే విషయాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ వద్ద ప్రస్తావించగా.. అక్రమాలను ఎంత మాత్రం సహించేదిలేదని, అవసరమైన చర్యలు తప్పవని వారు తెలియజేశారన్నారు.

**ఆ అదృశ్య శక్తి ఎవరు?**

వైసిపి అరాచక పాలనలో విసిగి వేసారిపోయిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అధికారం అప్పగించారన్నారు. అయితే విశాఖలోని కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపి కి కొమ్ము కాయడంతో పాటు శారదా పీఠానికి రక్షణ కవచంగా నిలుస్తున్నారన్నారు. అయితే ఆ అదృశ్య శక్తి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు, ఎంపీ శ్రీ భరత్, తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు గండి బాబ్జి.. ఈ ముగ్గురిలో ఎవరో ఒకరు అయి ఉంటారని భావిస్తున్నామని బి.వి.రామ్ ఆరోపించారు. ఈ పరిస్థితులలో ప్రజలలో కూటమి ప్రభుత్వంపై విశ్వసనీయత పెరగాలంటే తక్షణమే వైసీపీ నాయకులకు, శారదా పీఠానికి రక్షణ కవచంగా మారిన అదృశ్య శక్తిని చంద్రబాబు నాయుడు గుర్తించి.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలోనే వాస్తవాలను నీకు తెలిసినందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి రామ్ విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా గతంలో భీమిలిలో శారదాపీఠానికి వైసీపీ ప్రభుత్వం కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవడంలో కీలకమైన ఫైల్ ని ముందుకు కదలకుండా పల్లా శ్రీనివాసరావు అడ్డుకున్నారని ఆరోపించారు. అయితే తెలుగు శక్తి రంగంలోకి దిగడంతో ఆ భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోగలిగిందన్నారు. పాత్రికేయుల కోసం శారదాపీఠం భూములు కేటాయించాలి. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములను ఎన్నో సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న పాత్రికేయులకు కేటాయించాలని బి.వి.రామ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిస్వార్ధంగా సమాజానికి ప్రభుత్వానికి మధ్య సేవలు చేస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వం స్థలాలను కేటాయించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## ఈశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నైదాన శ్రావణ్ కుమార్ దంపతులు



**పాచిపెంట, మే 9, మేజర్ న్యూస్:** మండలంలోని మాతుమూరులో ఈశ్వర ఆలయ నిర్మాణానికి శుక్రవారం నైదాన శ్రావణ్ కుమార్ దంపతులు శంకుస్థాపన చేశారు. మాతుమూరు సమీపంలో గ్రీన్ ఫీల్డ్ రహదారి ప్రక్కనే ఉన్న 20 సెంట్లు జిరాయితీ భూమిని నైదాన కుటుంబం విరాళంగా ఇచ్చారు. దీని విలువ సుమారు 60 లక్షల రూపాయలు వరకు ఉంటుంది. రాజకీయాలకు అతీతంగా గ్రామపెద్దలు ఐక్యతతో ఆలయ నిర్మాణానికి కంకణం కట్టుకున్నారు.ఆలయ నిర్మాణానికి సుమారు 60 లక్షల రూపాయలు విలువ చేసే 20 సెంట్లు స్థలాన్ని నైదాన శ్రావణ్ కుమార్ దంపతులు విరాళంగా ఇచ్చినందుకు గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోను దనంజయ, సాలూరు ఏ.ఎం.సి. చైర్మన్ ముఖి సూర్యనారాయణ, ఎం.పి.టి.సి. మూకల మోహన రవళి, గ్రామ పెద్దలు శనగల సింహాచలం, మూకల అప్పారావు, ముఖి శ్రీనివాసరావు, బోను ఫల్గునరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంతబయలు వద్ద పలు విషయాలపై పోలీసుల అవగాహన సదస్సు




**పరవాడ, మే 9 ,మేజర్‌న్యూస్:** పరవాడ మండలంలోని సంతబయలులో నిర్వహించిన అవగాహన సదస్సులో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విష్ణు స్వరూప్, గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్. మల్లికార్జున రావు , వర్తక సంఘాల ప్రతినిధులు ,పంచాయితీ కార్యవర్గ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రజల్లో పోలీస్ వ్యవస్థ పై విశ్వాసాన్ని పెంపొందించేందుకు, నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలోకి వస్తున్న అపరిచితులపై నిఘా పెట్టి, వారి వివరాలు తీసుకొని అద్దెకు ఇల్లు ఇవ్వరాదని సూచించారు.గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఈ నెలాఖరు లోగా నాలుగు ముఖ్య కూడళ్లలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. డీఎస్పీ విష్ణు స్వరూప్ సూచిస్తూ, స్థానిక వ్యాపారస్తులు మరియు ఇంటి యజమానులు తమ షాపులు, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రతి షాపులో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వివరించారు.బెట్టింగ్ యాప్స్ ప్రభావానికి గురికాకుండా పిల్లలను కాపాడాలని, తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.గంజాయి, మత్తు పదార్థాల వినియోగం నుండి యువతను దూరంగా ఉంచాలని హెచ్చరించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి, ముఖ్యంగా అపరిచితుల ఫోన్లు, ఓటిపి మోసాల విషయంలో జాగ్రత్త వహించారని సూచించారుమైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.ఏ సమయంలోనైనా అనుమానం కలిగినపుడు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.రాత్రి గస్తీ నిర్వహణలో భాగంగా వ్యాపారస్తుల భాగస్వామ్యంతో ఉత్సాహ వంతులను నియమించాలన్న ప్రతిపాదన పై చర్చించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ కృష్ణారావు , పంచాయతీ కార్యదర్శి ఆర్. మురళీధర్ పట్నాయక్ , వార్డు సభ్యులు పోతల అప్పలనాయుడు , పైల అప్పలనాయుడు గారు, సత్యవేణి , గ్రామ పెద్దలు రెడ్డి శ్రీనివాస్ , పైల రామచంద్రరావు గారు, వర్తక సంఘ సభ్యులు, వ్యాపారస్తులు, మరియు సుమారు 150 మంది గ్రామ ప్రజలు హాజరై చురుకైన భాగస్వామ్యం చూపారు